సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 17 సంచిక: 149
పేజీలు: 08 వెల: రూ.2:00
హైదరాబాద్ బుధవారం 27 మే 2026
Published from Hyderabad, Vijayawada.

## దేశంలో అసహజ జనాభా మార్పు

- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,మే26(సాక్ష్యం): అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం

మిగతా 3 లో..



## చొరబాటు దారులూ పారిపోండి

వెళ్లగొట్టక ముందే పారిపోతే మంచిది
జైల్లో పెట్టి తిండి పెట్టేది లేదు
బంగ్లాదేశ్ వలసదారులకు సీఎం సువేందు హెచ్చరిక

కోల్‌కతా,మే26(సాక్ష్యం): పశ్చిమబెంగాల్‌లో ఉ ంటున్న బంగ్లాదేశ్ అక్రమవలసదారులపై చర్యలను

మిగతా 2 లో..



## మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

సంపద సృష్టించే శక్తిగా మహిళలకు ప్రోత్సాహం
సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించిన సీతక్క

హైదరాబాద్,మే 26 (సాక్ష్యం): మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్,

మిగతా 2 లో..



## గవర్నర్‌ను కలిసిన టీఆర్ఎస్ అధినేత కవిత

వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని వినతి

హైదరాబాద్,మే 26 (సాక్ష్యం): ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరినట్లు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)

మిగతా 2 లో..



# మార్పు తథ్యమే!?

## కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

### డికెకు పగ్గాలు అప్పగించేందుకు రంగం సిద్ధం
### సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపే యత్నం?

**కర్ణాటక రాజకీయాల్లో గత కొంత కాలంగా కొనసాగుతున్న సీఎం మార్పు ఊహాగానాలకు కాంగ్రెస్ పార్టీ క్లారిటీ ఇచ్చింది. మంగళవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశం అయిన అనంతరం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ, నేటి చర్చ కేవలం త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలు, కర్ణాటక పరిషత్ ఎన్నికలపైనే జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రిని మారుస్తారనే వార్తలు కేవలం ఊహాగానాలని, వాటిలో ఎలాంటి వాస్తవం లేదు అని స్పష్టం చేశారు.**

న్యూఢిల్లీ,మే26(సాక్ష్యం): కర్ణాటకలో నాయకత్వ పోరుకు తెరపడనున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం. సిఎం మార్పు లేదని బయటకు చెబుతున్నా, డికె శివకుమార్‌కు పగ్గాలు అందించేందుకు కాంగ్రెస్ రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల మూడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మరోసారి నాయకత్వ సమస్య తెరపైకి వచ్చింది. పార్టీ అధిష్ఠానం సిద్ధరామయ్య, డీకేలను న్యూఢిల్లీకి పిలవడంతో ఎట్టకేలకు సమస్య కొలిక్కి

మిగతా 2 లో..

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



కరీంనగర్,మే26(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలం అయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వానివా, రాష్ట్ర ప్రభుత్వానివా అన్న విషయంపై సమాధానం చెప్పాలన్నారు. ధాన్యం రవాణా ఖర్చులను కూడా పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని

మిగతా 3 లో..



## ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు
భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం

హైదరాబాద్,మే26(సాక్ష్యం): రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉ ప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

మిగతా 2 లో..

## వాహనదారులపై మళ్లీ పిడుగు

సీఎన్‌జీ ధరలు పెంచిన కేంద్రం
వరుసగా నాలుగోసారి పెరిగిన ధరలు

న్యూఢిల్లీ,మే26(సాక్ష్యం): కేంద్రం మళ్లీ షాకిచ్చింది. సీఎన్‌జీ ధరలను మరోసారి పెంచింది. కిలో సీఎన్‌జీపై రూ.2 పెంచింది. పెరిగిన ధరలు మంగళవారం నుంచే అమలులోకి వచ్చాయి. తాజా పెంపుతో ఢిల్లీలో సీఎన్‌జీ ధర రూ.81.09 నుంచి రూ.83.09కి చేరింది. సీఎన్‌జీ ధరలను పెంచడం మే 15వ తేదీ నుంచి ఇది నాలుగోసారి

మిగతా 2 లో..






## శంషాబాద్‌లో 180 ఎకరాలు హాంఫట్

తెలంగాణలో అవినీతి రాజ్యం
అడ్డంగా దోచుకుంటున్న కాంగ్రెస్
సింగరేణిలో కోట్ల రూపాయాల బొగ్గు మాయం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ సంచలన ఆరోపణలు**

హైదరాబాద్,మే26(సాక్ష్యం): తెలంగాణలో అవినీతి రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. భూముల ఆక్రమణలు, రెవెన్యూలో వేలకోట్ల స్కామ్‌లు, సింగరేణిలో బొగ్గు స్కకమాలు జరుగుతున్నాయని అన్నారు. అడ్డంగా దోచుకుంటున్నారని

మిగతా 3 లో..

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

యుద్ధ ప్రభావంతోనూ సరఫరాలో అంతరాయం
రైతులు పంట వ్యర్థాలను తగులబెట్టవద్దు
మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్,మే26(సాక్ష్యం): యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు ఆరోపించారు. యుద్ధ ప్రభావంతో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు

మిగతా 3 లో..

అర్హులంతా ఓటరు జాబితాలో

## ఉండాల్సిందే

అనర్హుల పేర్లను మాత్రమే తొలగించాలి
సర్ ప్రక్రియపై ఎన్నికల అధికారి ఆదేశాలు



హైదరాబాద్,మే26(సాక్ష్యం): భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో భాగంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ఆయన స్పష్టం

మిగతా 3 లో..

## సంపాదకీయం

### చాపకింద నీరులా ఎబోలా వ్యాప్తి!

ఎబోలా వణికిస్తోంది. కరోనా అంత వేగంగా కాకపోయినా మెల్లగా చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీంతో ఇప్పుడు ప్రపంచ దేశాలకు కొత్త తలనొప్పి ప్రారంభం అయ్యింది. ఆఫ్రికా దేశాల నుంచి ఇతర దేశాలకు విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు అప్రమత్తం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అన్ని దేశాలకు హెచ్చరికలు జారీచేసింది. కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాలకు పాకిన ఎబోలా వందల మందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం చాలా కష్టమని అంతర్జాతీయ ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనుషులకు సోకే నాలుగు రకాల ఎబోలా వైరస్‌ల్లో బుండిబుగ్యో ఒకటి. దీనిని ఉగాండాలోని ఓ పర్వత ప్రాంతంలో తొలిసారి కనుగొన్నారు. గతంలో రెండుసార్లు మాత్రమే వ్యాపించడంతో అధికారులు పెద్దగా దృష్టిపెట్టలేదు. ఫలితంగా తాజాగా వ్యాపించిన ప్రదేశంలోని ల్యాబ్ పరీక్షల్లో దీనిని గుర్తించే సౌకర్యం లేకపోవడంతో.. గుర్తించేందుకు జాప్యం జరిగింది. మొదటి దీనిని గుర్తించేందుకు నమూనాను వేల మైళ్ల దూరంలో ఉన్న గవర్నమెంట్ రీసెర్చి ల్యాబ్‌కు పంపాల్సి వచ్చింది. ఈశాన్య కాంగోలోని యుద్ధ ప్రభావిత ప్రాంతమైన ఉగాండా సరిహద్దుల్లో తొలి ఎబోలా కేసు నమోదైంది. అక్కడ ఒక హెల్త్ వర్కర్ వాంతులు, జ్వరంతో చికిత్స తీసుకొని కొన్ని రోజుల్లోనే మరణించారు. ఆ తర్వాత ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఇంటికి తరలించారు. దానిని తాకిన చాలా మందికి కొన్నాళ్లకే ఎబోలా లక్షణాలు బయటపడ్డాయి. వైరస్ సోకిన వారికి కొన్ని వారాలపాటు వ్యాధి లక్షణాలు బయటపడకపోవడంతో ఎక్కువ మందికి సోకే అవకాశం కలుగుతోంది. వ్యాధి వ్యాపించిన ప్రదేశం కాంగోలో ప్రధాన మైనింగ్ కేంద్రం కావడంతో జనాభా రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో 2018లో ఎబోలా వ్యాపించిన సమయంలో దానిని కట్టడి చేయడానికి ఏకంగా రెండేళ్ల సమయం పట్టింది.ఎబోలాలో జైర్ అనే స్ట్రెయిన్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. దీంతో పోలిస్తే బుండిబుగ్యో ఎబోలా వైరస్ కొంచెం నెమ్మదిగానే తన సంఖ్యను పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో 2014లో 11,300 మంది ప్రాణాలు తీసింది జైర్ వేరియంట్. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఎబోలా వ్యాప్తి. దీంతో పోలిస్తే బుండిబుగ్యో వేరియంట్ సోకిన వారిలో 30? మంది మాత్రమే ప్రాణాలు కోల్పోయారు. కాకపోతే దీనికి ఇప్పటి వరకు ఎలాంటి వ్యాక్సిన్, చికిత్స లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.ఈశాన్య కాంగోలోని ఇటూరి ప్రావిన్స్‌లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. రోజు రోజుకూ మృతులసంఖ్య పెరుగుతుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ బుండిబుగ్యో ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమ్జ్జం÷న్సీగా ప్రకటించింది. ప్రస్తుతం కాంగో, ఉగాండ, దక్షిణ సూడాన్‌లలో వ్యాప్తి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. మరోవైపు భారత ప్రభుత్వం కూడా బుండిబుగ్యో ఎబోలాపై అప్రమత్తమైంది. ప్రజలు అత్యవసరమైతే తప్ప కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు ప్రయాణించవద్దని హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఇపపటివరకు కాంగోలో మొత్తం 867 మందికి ఈ వ్యాధి వ్యాపించగా.. 204 మరణాలు నమోదయ్యాయి. ఎబోలా ఎఫెక్ట్ భారత్‌పైనా పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెలాఖరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన నాల్గవ 'ఇండియా–ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ప్రస్తుతం కలకలం రేపుతున్న ఎబోలా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ఆరోగ్య శాఖ దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ముందుగా నిర్దేశిరచిన షెడ్యూల్ ప్రకారం 4వ ఇండియా–ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ మే 28 నుంచి మే 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ క్లిష్ట సమయంలో ఆఫ్రికా దేశాలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలియజేసిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆఫ్రికా సీడీసీ' నేతృత్వంలో జరుగుతున్న ప్రజారోగ్య సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల నియంత్రణ ప్రయత్నాలకు భారత్ తన వంతు సాంకేతిక, వైద్య సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ అంతర్జాతీయ ప్రయాణికులకు కీలకమైన హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారు లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణించి భారత్‌కు వచ్చే వారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని అధికారులకు నివేదించాలని ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హై–రిస్క్'గా వర్గీకరించిన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎబోలా లక్షణాలు ఉన్నా లేదా బాధితులతో పరిచయం ఉన్నా ప్రయాణికులు స్వచ్ఛందంగా విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి భారతదేశంలో ఎక్కడా ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. డబ్ల్యూహెచ్ఓ సూచనల ప్రకారం ప్రభుత్వం అన్ని ముందస్తు నివారణ చర్యలను తీసుకుంటోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎబోలా నివారణకు అవసరమైన సన్నద్ధతతో ఉండాలని కేంద్రం ఆదేశించింది. 'ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

### గవర్నర్‌ను కలిసిన టీఆర్ఎస్ అధినేత కవిత

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షురాలు కవిత తెలిపారు. లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. వెలుగుమట్లతో పాటు వికారాబాద్ జిల్లా కడ్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసి గవర్నర్‌ను కలిశామని చెప్పారు. వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరామన్నారు. కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు జారీ చేసిన భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు తదితర సమస్యలపై బాధితులతో కలిసి గవర్నర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. న్యాయం జరగకపోతే మళ్లీ పోరాట బాట పడతామని కవిత చెప్పారు.



# మార్పు తథ్యమే!?

మొదటిపేజీ తరువాయి..

వచ్చినట్టు చెబుతున్నారు. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు అధిష్టానం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసి కేంద్రంలో కీలక పాత్ర పోషించాల్సిందిగా కోరిందని తెలుస్తోంది. తగిన సమయం తీసుకుని నిర్ణయం చెప్పాల్సిందిగా ఆయనకు సూచించినట్టు చెబుతున్నారు. దీంతో సిద్ధరామయ్య రెండు, మూడు రోజుల్లో రాజీనామా చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే ఢిల్లీ సమావేశంలో చర్చించినట్టు కాంగ్రెస్ అధిష్టానం చెబుతున్నప్పటికీ ఈ సమావేశంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పిడిపై ప్రధానంగా చర్చ జరిగినట్టు



చెబుతున్నారు. డీకే శివకుమార్‌కు అధికారాన్ని (సీఎం) బదిలీ చేసేందుకు అధిష్టానం ఏకగ్రీవంగా మద్దతు పలికిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు 6 గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తో పాటు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సూర్జేవాలా పాల్గొన్నారు. కర్ణాటకలో జరిగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. సీఎం పదవిని సిద్ధరామయ్య చేపట్టారు. అయితే డీకే శివకుమార్‌తో రెండున్నరేళ్లు చొప్పున పదవీకాలం పంచుకునేందుకు అప్పట్లో నిర్ణయం జరగిందని ఆయన వర్గం చెబుతోంది. ఈ వాదనను సిద్ధరామయ్య తోసిపుచ్చారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని, అయితే అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని తరచు చెబుతున్నారు. కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత నాయకత్వ పోరుపై రాష్ట్ర అసెంబ్లీ విపక్ష నేత, బీజేపీ నేత ఆర్ ఆశోక తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

కాంగ్రెస్‌లో సాగుతున్న కుర్చీలాట వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కోమా దశలోకి వెళ్లిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా కుప్పకూలిపోయింది అని అన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య సీఎం కుర్చీ కోసం జరుగుతున్న పోరును పరిష్కరించలేనంత బలహీనంగా కాంగ్రెస్ హైకమాండ్ తయారైందని ఆర్ అశోక ఎద్దేవా చేశారు. కర్ణాటక సీఎం మార్పుపై జోరుగా ప్రచారం సాగుతున్న తరుణంలో, సిద్ధరామయ్య, శివకుమార్ ఇద్దరూ దిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ కావడానికి ముందు అశోక ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 'మంత్రులు ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లాల్లో పర్యటించాలని పముఖ్యమంత్రి గతంలో చెప్పారు. కానీ స్వయంగా ముఖ్యమంత్రే ఆ రూల్ పాటించడం లేదు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఏ ఒక్క మంత్రి కూడా తమ జిల్లాల్లో పర్యటించడం లేదు. అందరూ దిల్లీ ర్యటనలోనే బిజీగా ఉన్నారు' అని అశోక విమర్శించారు. 'అధికార పోరు వల్ల పాలన కుప్పకూలే ప్రమాదం ఉందని రాష్ట్ర హోంమంత్రి జి.పరమేశ్వర గతంలోనే హెచ్చరించారు. కానీ పాలన కుప్పకూలి అప్పుడే ఏడాది దాటిపోయింది. ఇప్పుడు రాష్ట్రంలో ఎవరు సీఎంగా ఉంటారు. ఎవరు పదవి నుంచి తప్పుకుంటారో ఎవరికీ తెలియడం లేదు. ఈ గొడవలతో ప్రజలు చాలా విసిగిపోయారు' అని ఆశోక మండిపడ్డారు. అధికారం కోసం దిల్లీ చుట్టూ తిరుగుతున్న కాంగ్రెస్ నేతలు, వెంటనే బెంగళూరుకు వచ్చి రాష్ట్ర సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల దృష్టిలో ప్రస్తుత ప్రభుత్వం ఉండి కూడా చచ్చిపోయినట్లే అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇక కలబురగి జిల్లా ఆలంద్‌లోని లాడ్లే మాషాక్ దర్గాకు సంబంధించి 2022లో జరిగిన దాడుల నాటి కేసులను కాంగ్రెస్ సర్కార్ వెనక్కు తీసుకోవడాన్ని అశోక తప్పుపట్టారు. దీనిని మైనారిటీలను ఆకర్షించే ఓటు బ్యాంకు రాజకీయంగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి చర్యల వల్లే ఇతర ప్రాంతాల్లో మతపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని, హిందూ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల భత్కల్‌లోని జగతే కట్టె వద్ద పునర్నిర్మించిన 'మూరి కట్టె' అనే మతపరమైన వేదికను మైనారిటీ వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు ధ్వంసం చేశారని ఆయన గుర్తు చేశారు. "ఆ ఘటన సమయంలో పోలీసులు, హిందూ కార్యకర్తలపై దాడులు జరిగాయి. అయినప్పటికీ ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదు" అని అశోక మండిపడ్డారు. కాంగ్రెస్ మైనారిటీ బుజ్జగింపు ధోరణికి, హిందువులను రక్షించడంలో వైఫల్యానికి, ఓటు బ్యాంకు రాజకీయాలను వ్యతిరేకంగా మే 29న బీజేపీ 'భత్కల్ ఛలో' నిరసన కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటించారు.

## ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'



కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా–శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## వాహనదారులపై మళ్లీ పిడుగు




మొదటిపేజీ తరువాయి..

కావడం గమనార్హం. మే 15వ తేదీన మొదట కిలోకు రూ.2 పెంచగా.. అనంతరం రెండుసార్లు ఒక్క రూపాయి చొప్పున కేంద్రం పెంచింది. తాజాగా మరో రూ.2 పెరగడంతో నాలుగోసారి సీఎన్‌జీ ధరలు పెరిగినట్లయ్యింది. గత 11 రోజుల్లో మొత్తం రూ.7 వరకు ధరలు పెరగడంతో వాహనదారులు, ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై అదనపు భారం పడనుంది. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని పదేపదే ప్రకటించిన కేంద్రం.. ఎన్నికలు




ముగిశాక వరుసగా ధరలు పెంచుకుంటూ పోతున్నది. తాజాగా మరోసారి ఇంధన ధరలను పెంచింది. సోమవారం నాడు పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 2.61, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2.71 చొప్పున ధరలు పెరిగాయి. తాజా పెంపుతో మే 15 నుంచి లీటర్‌కు మొత్తం పెంపు రూ.7.5కు చేరింది. గడచిన 11 రోజుల్లో ఇంధన ధరలు పెరుగడం ఇది నాలుగోసారి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 99.51 నుంచి రూ. 102.12 చేరుకోగా లీటర్ డీజిల్ ధర రూ. 92.49 నుంచి రూ. 95.20కి పెరిగింది.

### మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క



వ్యాఖ్యానించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.

### చొరబాటు దారులూ పారిపోండి

మొదటిపేజీ తరువాయి..

సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. అక్రమవలసదారులను వారి స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగానే బెంగాల్‌లోని అక్రమవలసదారుల పై సువేందు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. బంగ్లాదేశీయులను వారి స్వదేశానికి పంపేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో సీఎం బెంగాల్ సీఎం సువేందు అధికారి చొరబాటుదారులకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బెంగాల్ నుంచి వెళ్లగొట్టకముందే పారిపోవాలని సూచించారు. బంగ్లా ప్రజలు స్వచ్ఛందంగా వెళ్లకపోతే.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతమున్న విదేశీయుల చట్టానికి లోబడే తాము ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల అంశంపై మాట్లాడుతూ, కొత్త చట్టంతో కాకుండా ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించ డానికి సిద్ధంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటుదారులను జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. 'వారికి మనమెందుకు ఆతిథ్యం ఇవ్వాలని దేశ వనరులను మనం ఎందుకు దుర్వినియోగం చేయాలి. చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?' అని ప్రశ్నించారు. బంగ్లా పౌరులు స్వచ్ఛందంగా, శీఘ్రంగా వెళ్లకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్దఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని.. వారిని తిరిగి తీసుకువెళ్లడం అక్కడి ప్రభుత్వ బాధ్యత అని సువేందు పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైల్లో పెట్టొద్దని పోలీసులను ఆదేశించినట్లు తెలిపారు. వారికి ఆశ్రయమిచ్చి, తిండి పెట్టడానికి వారేమైనా మన బంధువులా అని ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం 'గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి' అనే నినాదంతో విదేశీయులను దేశం నుంచి పంపేయడానికి చర్యలు తీసుకుంటోంది.

## అర్హులంతా ఓటరు జాబితాలో
# ఉండాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి (ఎఫ్ఏసీ) జి.ఎస్. చారిలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి, ఐఏఎస్, సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు. మ్యాపింగ్ పక్రియ లో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే పనివిధానంపై నిరంతరం సమీక్షిస్తూ, మ్యాపింగ్ పక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే అపార్టుమెంట్స్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి సర్ పక్రియ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మురికివాడలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. పక్రియను మరింత సరళీతరం చేయడానికి ఎన్యూమరేషన్ ఫారాలు ఆంగ్లం, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ఓటర్ల మ్యాపింగ్ పక్రియ సక్రమంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పక్రియ నిర్వహణలో పాలుపంచుకుంటున్న క్షేత్రస్థాయి సిబ్బందిని ప్రోత్సహించేందుకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అవార్డు అందజేయనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు.

## శంషాబాద్‌లో 180 ఎకరాలు
# హాంఫట్



మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్‌పై ఆయన విరుచుకు పడ్డారు. శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు.

ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా? కలెక్టర్ ఉన్నాడా? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హఠావో – సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

మొదటిపేజీ తరువాయి..

బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ పక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తోందన్నారు. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఇకనైనా బేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కోరారు. అలాగే అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే లక్ష్యంగా 'రైతు గోస – బీజేపీ భరోసా' పేరుతో యాత్రలు నిర్వహిస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## దేశంలో అసహజ జనాభా మార్పు

మొదటిపేజీ తరువాయి..



సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

## ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

### అన్ని ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాం
### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్,మే26(సాక్ష్యం): ఎబోలా వైరస్‌పై తెలంగాణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎబోలా కేసులు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఎబోలా లక్షణాలు ఉన్న వారిని గుర్తించలేదని పేర్కొన్నారు. ఎబోలాపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కట్టుదిట్టమైన స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. డీఆర్సీ, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్కానింగ్ చేస్తున్నామన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక వైద్య బృందాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో 10 పడకల ఐసోలేషన్ వార్డు ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. డాక్టర్ సునీల్ కుమార్ నోడల్ అధికారిగా నియామించినట్లు చెప్పారు. అనుమానితుల సాంపుల్స్‌ను మహారాష్ట్ర పుణెళిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపామన్నారు. ఃదేశాల నుంచి 58 మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు. వారిలో ఎవరికీ ఎబోలా లక్షణాలు లేవని తెలిపారు. 58 మందిని 21 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో అధికారులు ఉంచారని గుర్తు చేశారు. 108 అంబులెన్స్‌లను 24



గంటలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. అన్ని ప్రభుత్వాసుపత్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. న్ఫెక్షన్ కంట్రోల్ ప్రోటోకాల్స్ కచ్చితంగా అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులను ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. ప్రజారోగ్య రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు.

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

మొదటిపేజీ తరువాయి..

ముందే కేంద్రాన్ని పలుమార్లు కోరినా సరఫరా సమస్య కొనసాగుతోందన్నారు. యూరియా సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని చెప్పారు. ఇకపోతే రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం రైతుల భవిష్యత్తుకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం పూర్తిగా దెబ్బతింటుందని, నేలలోని పోషకాలు తగ్గిపోవడంతో యూరియా, పురుగుమందుల ప్రభావం కూడా తగ్గిపోతుందని మంత్రి తెలిపారు. అందువల్ల పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందజేస్తామని మంత్రి వెల్లడించారు. అయినప్పటికీ పంట అవశేషాలను కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాటిలైట్ సాంకేతికత ద్వారా పంట అవశేషాల దహనాన్ని గుర్తిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న విమర్శలు అన్యాయమని మంత్రి వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణంగా పడే వర్షాలు తగ్గే అవకాశం ఉందని మంత్రి హెచ్చరించారు.

## స్కూళ్లు, ఆలయాలకు దూరంగా మద్యం షాపులు

### సబ్సిడీ క్యాంటీన్లలో 5లకే చేప భోజనం
### ఆదేశాలు జారీ చేసిన సిఎం సువేందు

కోల్‌కతా,మే26(సాక్ష్యం): పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి మంగళవారంనాడు పలు సంక్షేమ, నియంత్రణ చర్యలను ప్రకటించారు. విద్యాసంస్థలు, ఆలయాలకు ఒక కిలోమీటర్ దూరంలోపు మద్యం దుకాణాలపై నిషేధం విధించారు. మహిళలకు ప్రతినెలా ఆర్థిక సాయం, రాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీపై చేపలతో కూడిన భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సువేందు అధికారి వివరిస్తూ, స్కూళ్లు, కాలేజీలు, ఆలయాలకు కిలోమీటరు దూరంలోపు మద్యం దుకాణాలను అనుమతించమని చెప్పారు. అన్నపూర్ణ యోజన కింద అర్హులైన మహిళలకు రూ.3,000 ఆర్థికసాయం అందించనున్నామని, మే 27 నుంచి అప్లికేషన్లను సెక్రటేరియట్ నుంచి జారీ చేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీతో క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని, రూ.5కే చేపలతో కూడిన భోజనం అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ఇందుకోసం 400 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య శాఖ నుంచి వేరుచేస్తూ ప్రత్యేక ఆయుష్ శాఖను పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కాగా, నదియా, నార్త్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో అభివృద్ధి పనుల పురోగతిపై కూడా ముఖ్యమంత్రి మంగళవారంనాడు అధికారులతో సమీక్షా సమావేశం జరిపారు.

### దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్,మే26(సాక్ష్యం): తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ కలిశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో తనపై చేస్తున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. ఏపీ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని ప్రొఫెసర్ నాగేశ్వర్ స్పష్టం చేశారు. ఇటీవల ఓ టీవీ ఛానెల్‌లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ఏపీలో పలు చోట్ల కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో నాగేశ్వర్‌ను అరెస్టు చేసేందుకు ఏపీ పోలీసులు తెలంగాణకు చేరుకున్నారంటూ ప్రచారం జరిగింది.

## దేశవ్యాప్తంగా అజ్ఞాతంలో మరో 47 మంది మావోలు

### తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కేవలం నలుగురే
### గణపతి తదితరులు కూడా వెంటనే లొంగిపోవాలి
### మావోలకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ పిలుపు
### పోలీసులకు లొంగిన మావోలకు చెక్కులు అందచేత

హైదరాబాద్,మే26(సాక్ష్యం): మావోయిస్టు పార్టీలో నాలుగున్నర దశాబ్దాల పాటు పసునూరి నరహరి అలియాస్ సంతోష్ పని చేశారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మీడియా ఎదుట నరహరితోపాటు ఆయన భార్య ధనమ్మను తెలంగాణ పోలీసులు ప్రవేశపెట్టారు. మే 12వ తేదీన పోలీసుల ఎదుట నరహరి, ఆయన భార్య లొంగిపోయారు. వారిని ఈ రోజు మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. లొంగిపోయిన వారిద్దరికి రూ. 25 లక్షలు, రూ.20 లక్షలు చొప్పున డీజీపీ చెక్కులు అందజేశారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో తెలంగాణాకి చెందిన వారు ముగ్గురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఒకరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు 15, జార్ఖండ్ 13, ఒడిశాకు చెందిన 15 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని వివరించారు. 2024 నుండి ఇప్పటి వరకు 822 మంది మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్నారు. మొత్తం 334 ఆయుధాలతో వీరంతా తెలంగాణా పోలీసులు ఎదుట లొంగిపోయారని చెప్పారు. ఇక తెలంగాణా పోలీసులు ముందు లొంగిపోయిన ఒడిశాకి చెందిన మావోయిస్టులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన మావోయిస్టులను త్వరలో వారి ప్రాంతాలకు వెళ్లి స్వయంగా కలుస్తానని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. తెలంగాణాకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతితోపాటు జాడే రత్న బాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు లొంగిపోవాలని ఈ సందర్భంగా వారికి డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్‌తోపాటు సదుపాయాలు కల్పిస్తామని అజ్ఞాతంతో ఉన్న మావోయిస్టులకు డీజీపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. 2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఈ సందర్భంగా వందల సంఖ్యలో మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అలాగే పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు నిరంతరాయంగా చేపట్టిన కూంబింగ్ కారణంగా భారీ సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. ఇక ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు అందజేశారు. దీంతో దేశంలో దాదాపుగా మావోయిస్టు పార్టీ ప్రాబల్యం దాదాపుగా తగ్గిపోయింది.



## మరోమారు పెరోల్‌పై బయటకు డేరాబాబా

### 9 ఏళ్లలో 16 సార్లు పెరోల్ పొందిన గుర్మీత్

న్యూఢిల్లీ,మే 26 (సాక్ష్యం): అత్యాచార కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ అలియాస్ డేరా బాబా మరోసారి 30 రోజుల పెరోల్‌పై విడుదలయ్యారు. హరియాణాలోని సునారియా జైలు నుంచి మంగళవారం బయటకు వచ్చారు. 2017లో శిక్ష పడిన తర్వాత ఆయనకు 16వసారి పెరోల్ లభించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తన శిష్యురాళ్లు ఇద్దరిపై అత్యాచారానికి ఒడిగట్టిన నేరానికి 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ మరోసారి పెరోల్‌పై విడుదలయ్యారు. 2017లో అతడికి శిక్ష పడిన నాటినుంచి పెరోల్‌పై తాత్కాలికంగా విడుదలవడం ఇది 16వ సారి. శిక్ష అనుభవిస్తున్న గత 9 ఏళ్లలో 400 రోజులకు పైగా అతడు జైలు బయటే గడిపాడు. ప్రస్తుత పెరోల్ కాలంలో డేరా బాబా సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కార్యాలయంలోనే ఉంటారని న్యాయవాది



జితేందర్ ఖురానా తెలిపారు. 2002లో ఒక జర్నలిస్టు హత్య కేసులో ప్రత్యేక సీబీఐ కోర్టు డేరా బాబాకు యావజ్జీవ కారాగార శిక్ష విధించగా.. ఏడేళ్ల జైలు జీవితం తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు. ఆ తర్వాత, తన శిష్యురాళ్లపై లైంగిక వేధింపుల కేసులో 2017లో గుర్మీత్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష విధించారు. నాటినుంచి జైల్లోనే ఉంటున్నాడు. 2020 నుంచి ఇప్పటివరకు వివిధ కారణాలతో 16 సార్లు పెరోల్‌పై విడుదలై.. రోజులతరబడి బయటే తిరుగుతున్నారు. ఇప్పటికి గుర్మీత్ శిక్ష ప్రారంభమై 9 ఏళ్లు అవుతోంది. ఈ 9 ఏళ్ల కాలంలో ఆయన 400 రోజులకు పైగా జైలు బయటే గడిపారు. ప్రస్తుత పెరోల్ కాలంలో గుర్మీత్.. సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కేంద్రంలో ఉండనున్నారు. అధికారులు కఠిన నిఘా మధ్య ఆయనను అక్కడికి తరలించినట్లు సమాచారం. గతంలో ఎన్నికల సమయాల్లో కూడా రామ్ రహీమ్‌కు పెరోల్ మంజూరు కావడం వివాదాస్పదమైంది. ప్రతిపక్ష పార్టీలు దీనిపై పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేశాయి. రామ్ రహీమ్ విడుదలయ్యే ప్రతిసారీ ఆయన అనుచరులు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఈసారి కూడా హరియాణా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు.

**అరబిందో ఫార్మా లిమిటెడ్**
**CIN: L24239TG1986PLC015190**
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నం.2, మైత్రివిహార్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, తెలంగాణ, ఇండియా.
వెబ్‌సైట్: www.aurobindo.com

**షేర్ సర్టిఫికేట్(లు) పోయిన విషయం గురించి ప్రకటన**

అరబిందో ఫార్మా లిమిటెడ్‌కు చెందిన ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్(లు) పోయినట్లు/ఎక్కడో మిస్ అయినట్లు నివేదించబడింది, వాటి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్(ల) జారీ కోసం రిజిస్టర్డ్ షేర్ హోల్డర్/ దరఖాస్తుదారు కంపెనీకి/ రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (RTA) కి దరఖాస్తు చేసుకున్నారు.

| హోల్డర్(ల) పేరు | ఫోలియో నం.(లు) | సర్టిఫికేట్ నం.(లు) | డిస్టింక్టివ్ నం.(లు) | షేర్ల సంఖ్య |
|---|---|---|---|---|
| ప్రతివాడ శ్రీరామ్ కృష్ణ దుర్గా ప్రసాద్ | APL009453 | 37089-37108 | 9023374-9205373 | 2000 (F.V. 10/-) |

పైన పేర్కొన్న షేర్ సర్టిఫికేట్(ల)ను ఏ విధంగానైనా కొనుగోలు చేయడం, డీలింగ్ లేదా బదిలీ చేయవద్దని దీని ద్వారా ప్రజలను హెచ్చరించడమైనది. సదరు షేర్లపై ఎలాంటి హక్కులు లేదా అభ్యంతరాలు ఉన్నవారైనా, ఈ నోటీసు ప్రచురించబడిన 15 రోజులలోపు తమ రాతపూర్వక క్లెయిమ్ లేదా అభ్యంతరాన్ని కంపెనీకి లేదా దాని ఆర్‌టిఏ రిజిస్టర్డ్ చిరునామాలకు పంపించాల్సి ఉంటుంది.
నిర్దేశిత గడువులోగా ఎలాంటి క్లెయిమ్‌లు రానట్లయితే, కంపెనీ దరఖాస్తుదారునికి డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్(ల)ను జారీ చేయడానికి తదుపరి చర్యలు తీసుకుంటుంది. డూప్లికేట్ సర్టిఫికేట్లు జారీ చేసిన తర్వాత, అసలు సర్టిఫికేట్లు రద్దయినట్లుగా పరిగణించబడతాయి మరియు వాటికి సంబంధించిన ఎటువంటి తదుపరి లావాదేవీలకు కంపెనీ బాధ్యత వహించదు.

తేదీ: 27.05.2026
ప్రదేశం: హైదరాబాద్
షేర్‌హోల్డర్ పేరు
ప్రతివాడ శ్రీరామ్ కృష్ణ దుర్గా ప్రసాద్

**PUBLIC NOTICE**

Notice is hereby given that the business presently carried on under the name and style of Sreeram Geo Consultancy Services, a Partnership Firm, is proposed to be converted into a Private Limited Company under the provisions of the Companies Act, 2013 in the name of Geo Stack Technologies Private Limited.
Upon such conversion, all the assets, liabilities, rights, obligations, contracts, licenses, permits, approvals, and business operations of the said Partnership Firm shall stand transferred to and vested in Geo Stack Technologies Private Limited, subject to necessary approvals and compliances under applicable laws.
The existing partners of Sreeram Geo Consultancy Services shall become shareholders/directors of the proposed Private Limited Company.
Any person having any objection, claim, or interest in respect of the proposed conversion may submit the same in writing along with supporting documents within 15 days from the date of publication of this notice to the address mentioned below.
**1. For Sreeram Geo Consultancy Services**
**Address: 01-11-94, Flat No 201, Sai Amrutha Kuteer, Shyamala Building, Bombay Halwa compound, Begumpet, Hyderabad.**
**Email: sridhar@sreeramgeo.com**
**Contact No.: 9908219660**
If no objection is received within the aforesaid period, it shall be presumed that no objection exists regarding the proposed conversion.
**For and on behalf of**
**Sreeram Geo Consultancy Services**
**Sd/-**
**Partner**
**Bandaru Sridhar**
**Date: 27/ 05/ 2026**
**Place: Hyderabad**

**GOOD NEWS TO FARMERS**

In pursuance to the Order No SO 2900(E) dated 24-10-2015 issued by Department of Agriculture and Co-Operation and Farmers Welfare Department, Government of India, we intend to manufacture and market following 100 % Water Soluble Mixture of Fertilizers (in Liquid/Granular Form) in all the Districts of Telangana State.

| S.No. | Brand Name | Type of Fertilizers | Nutrient Percent |
|---|---|---|---|
| 1 | Prathik | N:P:K | 19 : 19 : 19 |
| 2 | Prathik | N:P:K | 20:20:20 |
| 3 | Prathik | N:P:K | 15: 5: 10 |
| 4 | Prathik | Calcium Nitrate 18.8% & 15.5 % | CN 18.5% & 15.5% |
| 5 | Prathik | Potassium Magnesium Sulphate ($K_2O$ 22 %) | ($K_2O$ 22 %) |
| 6 | Prathik | Urea Phosphate 17:44:0 | 17:44:0 |
| 7 | Prathik | N:P:K (Potassium Nitrate ) | 13:0:45 |
| 8 | Prathik | N:P:K (Mono Ammonium Phosphate) | 12:61:0 |
| 9 | Prathik | N:P:K (Mono Potassium Phosphate) | 0:52:34 |

**These fertilizers will be helpful to the farmers for development of crops and increase in high yields. Manufactured & Marketed By :-**

**M/s. FORE FRONT AGRI SCIENCES**
Plot No : 3A/3, Survey No: 35, BLOCK-C, IDA Cherlapally Phase-I, Kapra Mandal, Medchal-Malkajgiri District, Hyderabad, Telangana-500051. Mail Id : forefrontagrisciences999@gmail.com
Customer Care No: +91- 96407569659, 9603722045

సాక్ష్యం



## ఖనిజాల తవ్వకం, శుద్దిపై కీలక ఒప్పందం

**క్వాడ్ విదేశాంగ్ మంత్రులు సమావేశంలో ఎంఓయూ**

న్యూఢిల్లీ,మే26: కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి సరఫరాలను సురక్షితం చేసే ఫ్రేమ్‌వర్క్‌కు సంబంధించిన ఒప్పందంపై భారత్‌- అమెరికాలు సంతకాలు చేశాయి. మంగళవారం న్యూఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రల సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా అమెరికా- భారత్‌ల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఇది చాలా సమయోచితమైన ? కీలకమైన విషయం అని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో సమక్షంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఈ ఒప్పందం పటిష్టమైన, వైవిధ్యభరితమైన సరఫరా గొలుసులను బలోపేతం చేస్తుందని, ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కీలక ఖనిజాలు, అరుదైన మూలకాల్ని తవ్వి తీయడానికి, వాటి నిర్వహణకు కీలకమని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. ఎన్నో సవాళ్లు, అదే సమయంలో ఎన్నో అవకాశాలు ఉన్న ఈ ప్రపంచంలో భారత్ ? అమెరికాల మధ్య ఉన్న సహకారం ఎంత సన్నిహితంగా ఉందో చెప్పడానికి ఇది మరో నిదర్శనం అని ఆయన అన్నారు. ఇక మార్కో మాట్లాడుతూ.. రూబియో అమెరికా ? భారతదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం.. అది ఇరు దేశాల జాతీయ ప్రయోజనాలకు ముఖ్యమైనదని ఆయన అన్నారు. మన ఆవిష్కరణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన కీలక ఖనిజాలు, సరఫరా గొలుసులకు ఇది దీర్ఘకాలిక విశ్వసనీయతనిస్తుంది. ఈ ఒప్పందంలో ఇరు దేశాలు వ్యూహాత్మక ప్రయోజనాలు ఉన్నాయి. క్రిటికల్ మినరల్స్ ఫోరమ్‌లో ఫిబ్రవరి 4వ తేదీన భారత్ చేరినప్పుడే ఈ ఒప్పందానికి పునాది పడిందది' అని రూబియో తెలిపారు.

## ప్రొద్దుటూరులో టిడిపి వర్గాల మధ్య ఘర్షణ

### లాఠీఛార్జ్ చేసి అదుపు చేసిన పోలీసులు

కడప,మే26: వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో మంగళవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. కడప జిల్లా ప్రొద్దుటూరులో అధికార టీడీపీకి చెందిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, మరో నేత ప్రవీణ్ రెడ్డి వర్గాల మధ్య తీవ్ర ఆధిపత్య పోరు రచ్చకెక్కింది. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుమారుడు కొండారెడ్డి భాగస్వామిగా ఉన్న ఎస్.ఎస్.షాపింగ్ మాల్ వద్ద రెండు వర్గాలు పరస్పరం రాళ్ల దాడికి పాల్పడ్డాయి. షాపింగ్ మాల్‌ను ప్రభుత్వ అనుమతులకు వ్యతిరేకంగా నిర్మించారంటూ ఇటీవల తెదేపా మాజీ ఇంఛార్జి ప్రవీణ్ మీడియా సమావేశంలో ఆరోపించారు. ఫర్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు తనిఖీకి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, ప్రవీణ్ వర్గీయులు మాల్ వద్దకు చేరుకున్నారు. ఇరు వర్గాలు పరస్పరం రాళ్లదాడికి దిగాయి. పోలీసులు లాఠీఛార్జి చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. స్థానిక ఎస్.ఎస్. షాపింగ్ మాల్ నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించారంటూ ప్రవీణ్ రెడ్డి చేసిన ఫిర్యాదుపై ఫైర్ సేఫ్టీ అధికారులు తనిఖీలకు రావడంతో ఈ వివాదం మొదలైంది. సదరు మాల్‌లో ఎమ్మెల్యే కుమారుడు కొండారెడ్డి భాగస్వామి కావడంతో, తనిఖీల సమయంలో ఇరు వర్గాల అనుచరులు అక్కడికి భారీగా చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరు పక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని, పరస్పరం రాళ్లు రువ్వుకునే వరకు వెళ్ళింది. ఈ ఘర్షణతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురికాగా, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేయడానికి లాఠీఛార్జ్ చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. ప్రస్తుతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మైలవరం ప్రాంతంలో ఈదురుగాలు బీభత్సం

**చెట్లు విరిగిపడి, ఇళ్లకు నష్టం**

**నష్టాన్ని అంచనా వేసి సాయం అందిస్తామన్న ఎమ్మెల్యే**

విజయవాడ,మే26: భారీ ఈదురు గాలుల వల్ల నష్టపోయిన వారిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ హామీ ఇచ్చారు. మంగళవారం మైలవరం ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకర్లతో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈదురు గాలులకు చెట్లు విరిగిపడి గృహాలు దెబ్బతిన్నాయని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని పేర్కొన్నారు. దెబ్బతిన్న గృహాలను అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారని చెప్పారు. విద్యుత్ స్తంభాలు పడిపోయి తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు. మంగళవారం సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరి స్తారన్నారు. ధాన్యం కొనుగోళ్లు జరగలేదని కొందరు పని పాట లేని వారు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. 95 శాతం ధాన్యం కొనుగోలు చేసి.. ఆ నగదు రైతుల ఖాతాల్లో వేయడం జరిగిపోయిందని వివరించారు. గత ప్రభుత్వంలో మూడు నెలలకు కూడా ధాన్యం నగదు పడేవి కావని వైసీపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. అసలు వాస్తవాలు రైతులకు తెలుసునని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడించారు. ఇటీవల మైలవరంలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. ఈ గాలులకు కరెంట్ స్తంభాలు విరిగిపడ్డాయి. భారీ చెట్లు కూడా నెలకొరిగాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పైవిధంగా స్పందించారు.

## అట్టహాసంగా కాకుండా ఆన్‌లైన్‌లో మహానాడు

అమరావతి,మే 26 :
రాష్ట్ర, దేశ పరిస్థితుల దృష్ట్యా ఈసారి మహానాడును అట్టహాసంగా కాకుండా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. జూమ్ యాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1870 క్లస్టర్లలో ఒకేసారి ఈ కార్యక్రమం నిర్వహించడం ఒక రికార్డుగా నిలవబోతోందని అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'గత 23-24 నెలల పరిపాలనలో యువత కోసం మెగా డీఎస్సీ ద్వారా 17,000 నుంచి 18,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం'.. 'గ్రూప్ 4, ఎస్ఐ, 5 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. చదువు మధ్యలో ఆపేసిన వారికి.. స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి బ్యాంకు సపోర్టుతో రుణాలు అందిస్తున్నాము. ఈసారి మహానాడు 'మహిళా శక్తి' థీమ్ మీద జరుగబోతోంది. దీని ముఖ్య ఉద్దేశం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే. డ్వాక్రా మహిళలకు ఎటువంటి హామీ లేకుండా 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నాము'.. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నాము. డ్రగ్స్ వాడకాన్ని వెంటనే గుర్తించేలా పోలీసులకు 'స్పాట్ అనాలసిస్' కిట్లను అందించాము. ఈసారి మహానాడులో రైతులకు, బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు సంబంధించి ప్రత్యేక తీర్మానాలు చేయబోతున్నాము' అని తెలిపారు.

# నేటినుంచి టిడిపి మహానాడు

**వర్చువల్ విధానంలో రెండ్రోజుల పండగ**

**పార్టీ నేతలతో చర్చించిన అధినేత చంద్రబాబు**

**రాష్ట్రంలో 'ఫార్మ్ టు హోమ్' విధానం**

**రైతుల నుంచి నేరుగా ప్రజలకు ఉత్పత్తులు**

**అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,మే26:
టీడీపీ మహానాడు 2026 రెండ్రోజుల పాటు జరుగనుంది. బుధ,గురువారాల్లో ఈసారి పూర్తిగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నారు. దీనిని వివిధ మాధ్యమాల ద్వారా ప్రసారం చేస్తారు. ఈ విషయాన్ని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.
టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు, గ్రామ స్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహానాడు నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశర చేశారు. తెలుగువారు ఆసక్తిగా ఎదురు చూసే కార్యక్రమం మహానాడు అని, పార్టీకి అది ఒక భావోద్వేగమని సీఎం చంద్రబాబు అన్నారు. మహానాడు ద్వారా పార్టీ ప్రజలకు ఏ సందేశం ఇస్తుందో అన్న ఆసక్తి అందరిలో ఉంటుందని చెప్పారు. గతంలో కోవిడ్ సమయంలో కూడా డిజిటల్ పద్ధతిలో మహానాడు నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మరోసారి వర్చువల్ విధానాన్నే ఎంచుకున్నామని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున వర్చువల్ రూపంలో మహానాడు నిర్వహించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లస్టర్ల పరిధిలో మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీ ఎదుగుదలకు, కార్యకర్తలు నాయకులుగా ఎదగడానికి క్లస్టర్ విధానం ఉపయోగపడుతుందని వివరించారు. ఈసారి 'స్త్రీశక్తి' థీమ్‌తో మహానాడు నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. క్లస్టర్ల వారీగా క్షేత్రస్థాయిలో జరిగే మహానాడులో రాష్ట్రస్థాయి నాయకులు కూడా పాల్గొంటారని సీఎం చంద్రబాబు తెలిపారు. మహానాడులో సరైన మార్గనిర్దేశర చేసుకుని వాటిని అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరిలో జవాబుదారీతనం ఉండాలని.. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు అన్ని విధాలా సాధికారత సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించడంతో పాటు రాష్ట్రాభివృద్ధికి పునరంకితమయ్యేలా మహానాడును నిర్వహించుకుందామని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.




రాష్ట్రంలో 'ఫార్మ్ టు హోమ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరేలా కొత్త మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుందని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయం, ఆక్వా, పశుసంవర్ధక రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యడవోలు సమీపంలో 'కోకో సిటీ' ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు జులై నెలలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కడప జిల్లా పులివెందులలో నిర్మాణంలో ఉన్న ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేసినట్లు సీఎం పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత పరిశీలనకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆక్వా రంగానికి ప్రోత్సాహంగా కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ వర్తింపజేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే మత్స్యకారుల సంక్షేమం కోసం 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. రైతులు, మత్స్యకారులు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# నన్ను కొనడం మీ తరం కాదు

### డబ్బుకు అమ్ముడు పోయే వ్యక్తిని కాదు

## వైఎస్ అవినాశ్ రెడ్డికి బిటెక్ రవి సవాల్

కడప,మే26:
తనను కొనడం వైఎస్ అవినాష్ రెడ్డి వల్ల కాదు కదా.. ఆయన సోదరుడు వైఎస్ జగన్ వల్ల కూడా కాదని పులివెందుల టిడిపి ఇన్‌చార్జి బీటెక్ రవి అన్నారు. డబ్బు మీద వ్యామోహం, డబ్బు



మీద కక్కుర్తి కానీ తనకు లేదని.. అది మీకు మాత్రమే ఉందంటూ వైఎస్ అవినాశ్ రెడ్డి సోదరులకు ఆయన చురకలంటించారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి సోమవారం బీటెక్ రవిపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై మంగళవారం కడపలో బీటెక్ రవి స్పందించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి తీర్మానానికి మద్దతు ఇవ్వకుంటే రూ.15 కోట్లు ఇస్తామని చెప్పింది మీరు కదా? అని కడప ఎంపీని ఆయన సూటిగా ప్రశ్నించారు. తాను గతంలో విజయ సాయిరెడ్డిని కలిసి ఉంటే గత ఆరు సంవత్సరాలుగా మీరు ఎందుకు మౌనంగా ఉన్నారంటూ వారిని ఈ సందర్భంగా బీటెక్ రవి నిలదీశారు. 2014లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ అవినాష్ రెడ్డి తనను ఉల్లిమెల్లలోని తన తోట వద్దకు పిలిపించి కసునూరు ఎంపీటీసీ అంశంపై ఎందుకు చర్చించారన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య అంశంలో హైకోర్టులో సీబీఐ కేసును విత్‌డ్రా చేయడానికి తనతోపాటు ఆదినారాయణ రెడ్డికి బ్లాంక్ చెక్ ఆఫర్ చేయడం నిజం కాదా? .. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని క్యాంపుల్లోని అసంతృప్తుల వివరాలను తమకు చెప్పింది మీరు కాదా? అంటూ వైఎస్ అవినాష్ రెడ్డికి ఈ సందర్భంగా బీటెక్ రవి ప్రశ్నలు సంధించారు.
÷ాజశేఖర రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అయిన తరువాత బీబీఎమ్‌కు వచ్చిన వర్క్‌ను రద్దు చేయించి.. తద్వారా రూ.15 కోట్ల కమిషన్ తీసుకుని ఇళ్లు కట్టుకున్నది మీరని బీటెక్ రవి కుండబద్దలు కొట్టారు. అలాంటి నువ్వు.. నాపై మాట్లాడేదంటూ అవినాశ్ రెడ్డిపై బీటెక్ రవి నిప్పులు చెరిగారు. అరటి రైతుల కడుపు కొట్టి కమిషన్‌లు తీసుకున్న నేపథ్యం మీదంటూ అవినాష్ రెడ్డి తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. ÷ఖఐ రాజేశ్వర్ రెడ్డి, గణకణపల్లి కృష్ణారెడ్డిలను అడిగితే మీ ఎర్రచందనం దొంగతనాల గురించి వివరిస్తారన్నారు. మీ తాటాకు చప్పుడులకు తాను భయపడేది లేదంటూ అవినాష్ రెడ్డికి బీటెక్ రవి స్పష్టం చేశారు. ఉలిమెళ్ల తోటలో ఏం జరగలేదని చెబితే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ అవినాష్ రెడ్డికి సవాల్ విసిరారు. ఇప్పటివరకు పుష్ప 1 మాత్రమే అయింది.. ఇంకా పుష్ప 2, పుష్ప 3 కూడా చూపిస్తామని అవినాష్ రెడ్డిని బీటెక్ రవి హెచ్చరించారు.

# టిడిపి కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లు

### ఈ మహానాడు గిన్నిస్ రికార్డు ఎక్కబోతోంది

### టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా

అమరావతి,మే26:
తెలుగుదేశం పార్టీ ఈసారి నిర్వహించే మహానాడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఎక్కబోతుందని ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు.
రాష్ట్రంలోని 1875 క్లస్టర్లలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడుతో అనుసంధానం కాబోతున్నారని పేర్కొన్నారు. మంగళవారంమంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. ఇప్పటివరకు 1851 క్లస్టర్లతో సాంకేతికంగా మ్యాపింగ్, అనుసంధానం పూర్తయిందని తెలిపారు. మిగతా 24 క్లస్టర్లలో నెట్ కవరేజ్ లేకపోవడంతో వారందరిని మండల కేంద్రాలకు తీసుకువచ్చి మహానాడులో పాల్గొనే విధంగా చేస్తున్నామని వివరించారు. మొత్తం 20 తీర్మానాలు రెండు రోజుల్లో పూర్తిచేస్తున్నామని పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈ తీర్మానాలపై రెండు రోజుల్లో 65 నుంచి 80 మంది వరకు మాట్లాడుతారని చెప్పారు. మహిళలే కేంద్రంగా ఈసారి మహానాడు జరగనుందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు వస్తాయని చెప్పారు. ఏపీలో అభివృద్ధికి, సంక్షేమానికి అడ్డుపడటం, రాజధాని అమరావతి, పోలవరంపై జగన్ అండ్ కో చేసే కుట్రలపై మాట్లాడతామని అన్నారు. వైసీపీ హయాంలో చేసిన అరాచకాలపై కూడా మహానాడులో చర్చిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ వ్యవహరిస్తున్న తీరును కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమపై ఉందని తెలిపారు. మహానాడులో జగన్ అండ్ కో ప్రజా వ్యతిరేక చర్యలపై చర్చించడంతో పాటు తీర్మానం



కూడా చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు రాజకీయ తీర్మానం కూడా ఉంటుందని వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహానాడు జరుగుతుందని చెప్పుకొచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహానాడుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. సాంకేతికంగా కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అనుసంధానం చేశామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## బ్రిటిష్ వాళ్లకు ఊడిగం చేసిన చరిత్ర వైఎస్ కుటుంబానిది

**చరిత్ర మరచి జగన్ మాట్లాడుతున్నాడు: ఎమ్మెల్సీ భూమిరెడ్డి**

అమరావతి,మే26: జగన్ కుటుంబ రాజకీయాలన్నీ రక్త మాంసాలతో నిండినవేనని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రిటీష్ వాళ్లకు సాయం చేసిన చరిత్ర వైఎస్ కుటుంబానిదని దుయ్యబట్టారు. స్వాతంత్య్ర ఉద్యమం సమయంలో బ్రిటీష్ వాళ్లకు జగన్ కుటుంబం ఆహారం సరఫరా చేసిందని తెలిపారు. బ్రిటీష్ వాళ్ల మన్ననల కోసం దేశ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా పనిచేశారని రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. రాజారెడ్డి బ్రిటీష్ సైన్యంలో చేరి వారి కోసం పనిచేయలేదని చెప్పే ధైర్యం జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. మంగపేట ముగ్గురాయి గనుల కోసం వెంకటనరసయ్యను జగన్ కుటుంబం హత్య చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్యం÷-ర వచ్చే వరకూ రాజారెడ్డి దేశాలు పట్టుకుని తప్పించుకుని తిరిగాడని మండిపడ్డారు. హత్య చేయించటంతో పాటు చేసిన వారికి సుపారీ చెల్లించకుండా మోసం చేసిన చరిత్ర వైఎస్‌దని భూమిరెడ్డి ఆక్షేపించారు. ఇంత ఘన చరిత్ర కుటుంబ నేపథ్యం ఉన్న జగన్.. శాంతి కాముకుడిగా మాట్లాడటం విడ్డూరమని ఎద్దేవా చేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొన్న కారు

### ప్రమాదంలో ముగ్గురు మృతి

కాకినాడ,మే26:
తూర్పుగోదావరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గోకవరం మండలం కొత్తపల్లి శివారులో ట్రాన్స్‌ఫార్మర్‌ను కారు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందగా.. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మలిశాల గ్రామానికి చెందిన ఎనిమిది మంది మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతానికి విహారయాత్రకు వెళ్లారు. జగ్గంపేటలోని ట్రావెల్స్ నుంచి కృష్ణ అనే వ్యక్తి ఇన్నోవా వాహనాన్ని సెల్ఫ్ సర్వీస్ కోసం తీసుకొచ్చారు. ఆయనతో పాటు మరో ఏడుగురు ఆ వాహనంలో మారేడుమిల్లి వెళ్లారు. తిరిగొస్తుండగా.. కొత్తపల్లి శివారు జీడిపిక్కల ఫ్యాక్టరీ వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొండిపూడి వివేక్ (19), బల్లిలా పద్మ (19), గట్ల లక్కీ (3) మృతి చెందగా.. కృష్ణ, కందిగట్ల నాని, రామకృష్ణ దొర, దుర్గ, నవ్యకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకు పోలీసులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు.

## జనసేనాని పవన్‌పై వ్యాఖ్యలు

**ప్రొపెసర్ నాగేశ్వర రావు అరెస్టుకు రంగం సిద్ధం**

**డిజిపి ఆనందంను కలిసి రక్షణ కల్పించాలన్న నాగేశ్వర్**

హైదరాబాద్,మే26: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ పోలీసులు అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఆంధ్రా పోలీసులు వచ్చి అరెస్ట్ చేస్తారన్న వార్తల నేపథ్యంలో నాగేశ్వర్ రావు ఇంటి వద్ద తెలంగాణ పోలీసులను మోహరించారు. ఈ నేపథ్యంలో నాగేశ్వర్ రావు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిశారు. తనకు భద్రత కల్పించాలని డీజీపీని కోరారు.
కాగా, తెలంగాణ రాష్ట్రంలో అరెస్ట్ చేయాలంటే ఇక్కడి పోలీసుల అనుమతి ఉండాలని, లేకపోతే అది అక్రమ అరెస్టుగా పరిగణించాల్సి వస్తుందని విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు అరెస్టుకు అనుమతి ఇస్తారా లేక అరెస్టును అడ్డుకుంటారా అని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ అరెస్ట్ చేసేందుకు వస్తే హైకోర్టులో అరెస్ట్ కాన్సిల్ చేసేందుకు రిట్ పిటిషన్ దాఖలు చేసే ఆలోచనలో ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు ఉన్నట్లు సమాచారం.



# ఆ పాత్ర కోసం కత్తిసాము నేర్చుకున్నా

**సినిమాల్లో సమకాలిన పాత్రలు చేయడం ఒకెత్తయితే.. చారిత్రక పాత్రల్లో నటించడం మరో సవాలు! ఈ క్రమంలో అప్పటి రాజులు, రాణుల్లా వేషభాషలు మార్చుకోవాలి.. ఆహార్యం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.. అంతకుమించి వాళ్లలా యుద్ధవిద్యలూ నేర్చుకోవాలి. 'ఛావా' సినిమా కోసం ఇవన్నీ చేశానంటోంది పాన్ ఇండియా నటి రష్మిక.**

సినిమాల్లో సమకాలీన పాత్రలు చేయడం ఒకెత్తయితే.. చారిత్రక పాత్రల్లో నటించడం మరో సవాలు! ఈ క్రమంలో అప్పటి రాజులు, రాణుల్లా వేషభాషలు మార్చుకోవాలి.. ఆహార్యం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.. అంతకుమించి వాళ్లలా యుద్ధవిద్యలూ నేర్చుకోవాలి. 'ఛావా' సినిమా కోసం ఇవన్నీ చేశానంటోంది పాన్ ఇండియా నటి రష్మిక. మరాఠా రాజు ఛత్రపతి సంభాజీ మహరాజ్ జీవితకథ నేపథ్యంలో రూపొందిందీ చిత్రం. ఇందులో ఆయన భార్యగా, మహారాణి యేసుబాయిగా నటించింది రష్మిక. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మరాఠా సామ్రాజ్యంపై దండెత్తిన సమయంలో తమ రాజ్యాన్ని కాపాడుకోవడానికి అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిందీ మరాఠా క్వీన్. ఇంతటి మహా యోధురాలి పాత్రలో నటించే అవకాశం రావడం తన అదృష్టమంటోందీ అందాల తార. ఈ క్రమంలో ఈ సినిమా అవకాశం తనకెలా వచ్చింది? చిత్రీకరణ సమయంలో తనకెదురైన పలు అనుభవాల్ని ఇటీవలే ఓ సందర్భంలో పంచుకుంది రష్మిక.

**ఎవరీ యేసుబాయి?**

మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన ఛత్రపతి శివాజీ పెద్ద కొడుకే సంభాజీ మహారాజు. ఆయన జీవితకథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమే 'ఛావా'. ఇందులో సంభాజీగా బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించగా, ఆయన భార్య-మహారాణి యేసుబాయిగా రష్మిక కనిపించింది. సంభాజీ భార్యగా, మరాఠా మహారాణిగానే కాదు.. వ్యక్తిగతంగా పోరాటయోధురాలు యేసుబాయి. 1689లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మరాఠా సామ్రాజ్యంపై దండెత్తిన సమయంలో తమ సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి యుద్ధరంగంలోకి సైతం దిగుతుందామె. ఈ యుద్ధంలో సంభాజీని ఔరంగజేబు చంపేశాక.. ధీరగా కదన రంగంలోకి దూకుతుంది యేసుబాయి. అతడి చేతిలో ఓడిపోయి 27 ఏళ్ల పాటు జైల్లో బందీగా ఉన్నప్పటికీ.. తన ధైర్యసాహసాల్ని ఏమాత్రం చెక్కుచెదరనివ్వదు. ఆపై 1719, జులై 4న జైలు నుంచి విడుదలై సతారాకు చేరుకుంటుంది. అందుకే ఈ రోజును ధైర్యసాహసాలకు ప్రతీకగా ఇప్పటికీ జరుపుకొంటున్నారు మరాఠీ ప్రజలు. ఇక 1730లో 'వారణాసి ఒప్పందం' సమయంలో యేసుబాయి ప్రదర్శించిన చురుకైన దౌత్యం, మరాఠా సామ్రాజ్య ఐక్యతను కాపాడడానికి ఆమె చేసిన కృషి.. మరాఠా చరిత్రలో ఆమెను ఒక శక్తిమంతమైన మహిళగా నిలబెట్టాయని చెప్పచ్చు.

**కత్తిసాము నేర్చుకున్నా!**

రాణులంటే రాజమహల్‌కే పరిమితం కారు.. సమయం వచ్చినప్పుడు తమలోని యుద్ధవిద్యల్నీ ప్రదర్శించి ధీర వనితలుగా పేరు తెచ్చుకున్న వారు ఎంతోమంది ఉన్నారు. యేసుబాయి ఇదే కోవకు చెందుతారు. అందుకే తన పాత్రలో ఒదిగిపోవడానికి కత్తిసాము నేర్చుకున్నానంటోంది రష్మిక.'యేసుబాయి పాత్ర కోసం సిద్ధమయ్యే క్రమంలో ఆమె ఆహార్యమేంటి? ఎలా ఉండేవారు? ఏం చేస్తుండేవారు? వంటి విషయాలన్నీ దర్శకుడు లక్ష్మణ్ నాకు కొన్ని బొమ్మల ద్వారా వివరించారు. వీటికి తోడు చరిత్ర పుస్తకాలు తిరగేసి మరికొన్ని విషయాలు తెలుసుకున్నా. నిజానికి ఇదో సవాలుతో కూడుకున్న పాత్ర. ఎందుకంటే యేసుబాయి కేవలం మహారాణి మాత్రమే కాదు.. యోధురాలు కూడా! అందుకే ఆమెలా యుద్ధ కౌశలాన్ని పెంచుకునేందుకు కత్తిసాము నేర్చుకున్నా. బాడీ లాంగ్వేజ్‌ను అలవాటు చేసుకున్నా. అంతేకాదు.. నాటి మరాఠీ మహారాణులు మాట్లాడే యాస మిస్సవకూడదని ఆరు నెలల పాటు, రోజుకు మూడు గంటల చొప్పున ప్రత్యేకంగా తరగతులు కూడా తీసుకున్నా. తెరపై నా పాత్ర నిడివి తక్కువే అయినా.. ప్రభావవంతమైన సన్నివేశాలుండడంతో ఆయా నైపుణ్యాలు పెంచుకునేందుకు శ్రమ పడాల్సి వచ్చింది. ప్రస్తుతం సినిమాకు వస్తోన్న స్పందన చూస్తుంటే మా కష్టానికి ప్రతిఫలం దక్కినట్లనిపిస్తోంది.. ఇక విక్కీ లాంటి అద్భుతమైన, మంచి మనసున్న నటుడితో తెర పంచుకోవడం మరో అనుభూతి!' అంటోంది అందాల భామ.

# నిద్ర పట్టకే... 'ద స్లీప్'

సమస్యలు కొందరిని ఆలోచనల్లో పడేస్తాయి. ఆవిష్కరణలకి ఊపిరి పోస్తూ వ్యాపారంలోకీ వచ్చేలా చేస్తాయి. సరిగ్గా ఈ కోవకే చెందుతారు 'ద స్లీప్ కంపెనీ' వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రియాంకా సాలోట్. కోటి రూపాయల జీతాన్ని కాదని పరుపులూ దిండ్ల తయారీతో వందల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది. సమస్యలు కొందరిని ఆలోచనల్లో పడేస్తాయి. ఆవిష్కరణలకి ఊపిరి పోస్తూ వ్యాపారంలోకీ వచ్చేలా చేస్తాయి. సరిగ్గా ఈ కోవకే చెందుతారు 'ద స్లీప్ కంపెనీ' వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రియాంకా సాలోట్. కోటి రూపాయల జీతాన్ని కాదని పరుపులూ దిండ్ల తయారీతో వందల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది. కంఫర్ట్ టెక్ లీడర్‌గానూ ఎదిగిన ఆమె ప్రస్థానంలోకి వెళితే...

ఆ రోజుల్ని తలుచుకుంటే ఇప్పటికీ భయమే. మొదటి బేబీ పుట్టాక అస్సలు నిద్రపట్టేది కాదు. ఆరునెలలకి తిరిగి ఆఫీసుకి వెళ్లా. ఇటు నిద్రలేక అటు ఉద్యోగంపై శ్రద్ధ పెట్టలేక ఇబ్బందిపడ్డా. ఆ నిద్ర లేని రాత్రుల నుంచి వచ్చిందే 'ద స్లీప్ కంపెనీ' అంటోందీ ఐఐఎం గ్రాడ్యుయేట్. రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలో ఓ చిన్న పల్లెటూరు ప్రియాంకది. వీళ్ల కుటుంబం చండీగఢ్‌లో స్థిరపడింది. ఇంటర్ వరకూ అక్కడే చదివి ఇంజినీరింగ్‌కి దిల్లీ వెళ్లిందీమె. కానీ ఎందుకో ఆ చదువు అంత ఆసక్తిగా అనిపించేది కాదట. ఆ సమయంలోనే ఫిల్ నైట్ 'షూ డాగ్', వాల్టర్ ఐసాక్‌సన్ రాసిన 'స్టీవ్ జాబ్స్' పుస్తకాలు ఆమె ఆలోచనలకు స్పష్టతను ఇచ్చాయి. నచ్చిందే చేయాలని చెప్పే ఆ పుస్తకాల స్ఫూర్తితో ఐఐఎం-కలకత్తా నుంచి ఎంబీఏ చేసి, జేపీమోర్గాన్ చేజ్‌లో కెరియర్ ప్రారంభించింది ప్రియాంక. అక్కణ్నుంచి సింగపూర్‌లోని ఫ్రాస్ట్ అండ్ సాలివిన్ కంపెనీకి వెళ్లింది. అదీ నచ్చలేదు. 'ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్' మార్కెటింగ్ విభాగంలో అవకాశం వచ్చింది. కొద్దికాలంలోనే పాంపర్స్ విభాగానికి ఇండియా హెడ్‌గా ఎదిగి, ఎన్నో అవార్డుల్నీ అందుకుంది. కథ ఇక్కడే మలుపు తిరిగింది. బాబు పుట్టడం, నిద్రలేమి, సొంతంగా ఏదైనా చేయాలన్న ఆలోచన ఆమెను కుదురుగా ఉండనీయలేదు. 'ఓ ధనవంతుడిగా చనిపోవడం పెద్ద విషయం కాదు. నేనేదో సాధించానన్న సంతృప్తితో నిద్రపోవాలి' అన్న స్టీవ్ జాబ్స్ మాటలు ఆమెను బాగా ఆకట్టుకున్నాయి. దాంతో ఉద్యోగానికి రిజైన్ చేసేసింది. 'కోటిరూపాయల పైనే జీతం... ఎవరైనా వదులుకుంటారా' అని అంతా వద్దన్నారు. క్లాస్‌మేట్, భర్త హర్షిల్ మాత్రం తనతోనే ఉన్నాడు.

**వెయ్యికి పైగా ప్రయోగాలు!**

'నిద్రపట్టక సరైన పరుపుకోసం బ్రాండ్‌లన్నీ వెతికా. ఏదీ సౌకర్యంగా అనిపించలేదు. ఆరోగ్యానికి కీలకం నిద్రే కదా. నిద్రలేమితో ఎందరో నానా కష్టాలు పడుతున్నారు. జీవితంలో సుమారు 26 సంవత్సరాలు నిద్రలోనే గడుపుతాం. అందుకే దీన్ని సీరియస్‌గా తీసుకుని మార్కెట్‌ను స్టడీ చేశా. ఈ రంగంలో 1960ల్లో వచ్చిన మెమరీ ఫోమ్ తరవాత చెప్పుకోదగ్గ ఆవిష్కరణ రాలేదు. ఏడాదిన్నరపాటు ప్రపంచవ్యాప్తంగా నిద్రశాస్త్రం గురించిన సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలను కలిశాం. డీఆర్‌డీవో రిటైర్డ్ మెటీరియల్ సైంటిస్ట్ డాక్టర్ త్రిపాఠి సహకారంతో వెయ్యికి పైగా ప్రయోగాలు చేశాం. నా జీవితంలో అది అత్యంత అధ్వాన్న సమయం. ఒక దశలో ఉద్యోగం మాని తప్పుచేశానా అనిపించింది. చివరకు సూపర్ స్ట్రెచీ స్మార్ట్‌గ్రిడ్ టెక్నాలజీ పరుపును రూపొందించారు త్రిపాఠీ. 2019లో కంపెనీ నెలకొల్పి ఈ టెక్నాలజీకి పేటెంట్‌నీ అందుకున్నాం' అంటారామె.

'మా పరుపులో హైపర్ ఎలాస్టిక్ పాలిమర్‌ను ఉపయోగించాం. అంటే- ఉన్నదాని కన్నా పదిరెట్లు ఎక్కువగా సాగి మళ్లీ యథాస్థితికి వస్తుంది. దాంతో బరువు, పడుకునే భంగిమలకి అనుగుణంగా ఉంటూ, సౌకర్యాన్నిస్తుంది. వెన్నునొప్పి ఉండదు. నాణ్యత, మన్నికలో ఎక్కడా రాజీపడలేదు. నిద్రశాస్త్రంలోనే ఇదో విప్లవం...' అంటూ దీన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారు. డీ2సీ ద్వారా నేరుగా ఫ్యాక్టరీ నుంచి ఇంటికే డెలివరీ చేయడం, సోషల్‌మీడియా ద్వారా కస్టమర్లతో టచ్‌లో ఉండటం, వంద రోజుల ఉచిత ట్రయల్ ... వంటి విభిన్న అంశాలతో తక్కువ సమయంలోనే వినియోగదారుల్ని ఆకట్టుకోగలిగారు. ప్రధానంగా ఆన్‌లైన్ అమ్మకాలే అయినప్పటికీ పలుచోట్ల ఆఫ్‌లైన్ స్టోర్లనీ తెరిచారు. ప్రారంభించిన నాలుగున్నరేళ్లలోనే వ్యాపారం దాదాపు రూ.500 కోట్లకు చేరింది.



**కృత్రిమ మేధతో...**

'భవిష్యత్తు డీప్ టెక్ ఉత్పత్తులదే' అంటూ సెన్స్ ఏఐ స్లీప్ అనలైజింగ్ పిల్లో ద్వారా మరోసారి మార్కెట్లోకి వచ్చారు ప్రియాంక. 'కృత్రిమ మేధతో పనిచేసే తొలి స్మార్ట్‌గ్రిడ్ పిల్లో ఇది. సెన్స్ ఏఐ అనేది ఆధునిక స్లీప్ ట్రాకింగ్ టెక్నాలజీ. ఇందులో లో-ఎనర్జీ రాడార్ టెక్నిక్‌ని వాడటంతో నిద్రకి ఆటంకం లేకుండానే వినియోగదారుల నిద్రాసమయాన్నీ నాణ్యతనీ శరీర కదలికల్నీ గుండెవేగాన్నీ శ్వాసరేటునీ లెక్కించి యాప్‌కి పంపిస్తుంది. దానిద్వారా ఎవరికి వాళ్లు తమ నిద్రా సమస్యల్ని తెలుసుకుని మంచి నిద్రకోసం తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే ఏఐ ఆవిష్కరణలమీదే దృష్టి పెడతా' అంటోన్న ప్రియాంక గ్లోబల్ కంఫర్ట్ టెక్ పరిశ్రమలో అడుగుపెట్టిన కొద్దికాలంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె ముందుచూపు ప్రశంసనీయమే కదూ!

# విద్యార్థీ డబ్బు లెక్క చూసుకో!

**ఆకాంక్ష, ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఖర్చులకోసం నెలకు రూ.6వేలు ఇస్తారు ఇంట్లో. కానీ 20వ తేదీ వచ్చేసరికి వాలెట్ ఖాళీ అయిపోతుంది. డబ్బులంటూ ఇంట్లో మళ్లీ అడుగుతుంది.**

ఆకాంక్ష, ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఖర్చులకోసం నెలకు రూ.6వేలు ఇస్తారు ఇంట్లో. కానీ 20వ తేదీ వచ్చేసరికి వాలెట్ ఖాళీ అయిపోతుంది. డబ్బులంటూ ఇంట్లో మళ్లీ అడుగుతుంది. ఈ పరిస్థితి అమ్మానాన్నల్ని అసహనానికి గురిచేస్తుంటుంది. విద్యార్థులేమో ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎంజాయ్‌మెంట్ అంటే... తల్లిదండ్రులేమో డబ్బు విలువ తెలుసుకునేది ఇంకెప్పుడు అంటారు. ఈ సమస్యకు పరిష్కారమేంటి? కాలేజీ అంటేనే రంగుల ప్రపంచం. చదువులొక్కటేనా... స్నేహితులూ, సరదాలూ, ఫ్యాషన్లూ, సినిమాలూ, షికార్లూ, షాపింగ్‌లూ, వారాంతపు విహారాలూ! వాటితోపాటే ఆర్థిక సవాళ్లు. పిల్లలకు చెలగాటం తల్లిదండ్రులకు ప్రాణసంకటంలా ఉంటుంది పరిస్థితి. ఇది అదుపు తప్పకుండా జాగ్రత్త పడాల్సిందే!

**తల్లిదండ్రులు ఏం చేయాలంటే...**

1. పిల్లల్ని బడ్జెట్ వేసుకోమనండి. అవసరాలు, పొదుపు, సరదాలు... మూడు విభాగాలుగా ఖర్చుల్ని విభజించుకోమనండి.
2. స్నేహితుల్లో ఈరోజు ఒకరు సినిమా అంటే, మర్నాడు ఇంకొకరు షాపింగ్ అంటారు. అన్నింటికీ సిద్ధమైపోకుండా జాగ్రత్త పడమనాలి. వీటికి వెళ్లకపోవడం త్యాగం కాదు, తెలివైన నిర్ణయం. సమయం, డబ్బు రెండూ ఆదా అని వివరంగా చెప్పండి.
3. చాలావరకూ పైచదువులకు రుణాలు తీసుకుంటున్నారు. డిగ్రీ పూర్తవగానే ఈఎంఐ మొదలవుతుంది. అందుకు ఆర్థిక క్రమశిక్షణ అవసరమని చెప్పండి.

**విద్యార్థులు ఏం చేయాలంటే..**

1. ఔటింగ్స్ కోసం కొంత మొత్తం అనుకుని దాన్లోనే ఖర్చు చేయండి.
2. మీ బడ్జెట్ సహకరించకపోతే, బెస్ట్ ఫ్రెండ్ అయినా ఈసారి కుదరదు, తర్వాత చూద్దామని చెప్పండి.
3. చదువు పూర్తవగానే లోన్ తీర్చాలి. అంటే ఉద్యోగం తప్పనిసరి. చదువు ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోండి. చదువు, ఉద్యోగం, డబ్బు... వీటి విషయంలో ప్రణాళిక, క్రమశిక్షణతో ఉండండి.
4. ఖర్చులకు తల్లిదండ్రులు ఇచ్చిన మొత్తంలో నెలాఖరుకు రూ.500 మిగిల్చి చూడండి. ఎంత సంతృప్తినిస్తుందో!
5. ఆర్థిక విషయాలు నేర్చుకోవడానికి కాలేజీ రోజులకి మించిన సమయం ఉండదు. నేటి పొదుపు బాట, రేపటికి ఆర్థిక బాసట.



# పెళ్లి దుస్తులపై పెట్స్..





పెళ్లి జీవితంలో ఒకేసారి వచ్చే వేడుక. అందుకే దీన్ని వినూత్నంగా జరుపుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు ఈతరం అమ్మాయిలు. ఈ క్రమంలోనే కొంతమంది వధువులు తమ పెంపుడు జంతువుల్నీ తమ వివాహంలో ఏదో ఒకలా భాగం చేయడం, తద్వారా వాటిపై తమకున్న ప్రేమను చాటుకోవడం చూస్తుంటాం. ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ముగ్ధా ఖత్రి కూడా అచ్చం ఇలాంటి ఓ వినూత్న ఆలోచనే చేసింది.

పెళ్లి జీవితంలో ఒకేసారి వచ్చే వేడుక. అందుకే దీన్ని వినూత్నంగా జరుపుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు ఈతరం అమ్మాయిలు. ఈ క్రమంలోనే కొంతమంది వధువులు తమ పెంపుడు జంతువుల్నీ తమ వివాహంలో ఏదో ఒకలా భాగం చేయడం, తద్వారా వాటిపై తమకున్న ప్రేమను చాటుకోవడం చూస్తుంటాం. ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ముగ్ధా ఖత్రి కూడా అచ్చం ఇలాంటి ఓ వినూత్న ఆలోచనే చేసింది. స్వతహాగా జంతు ప్రేమికురాలైన ఆమె.. తన పెట్స్‌కే కాదు, వివిధ ప్రమాదాల బారి నుంచి తాను కాపాడిన మూగజీవాలకూ తన పెళ్లిలో భాగం కల్పించింది. ఈ క్రమంలో చిత్రీకరించిన వీడియోను ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా ప్రస్తుతం అది వైరల్‌గా మారింది. ఆమె ఆలోచనను నెటిజన్లు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఇంతకీ ముగ్ధ ఏం చేసింది?

ముగ్ధది డెహ్రాడూన్. చిన్న వయసు నుంచే మూగజీవాలంటే జాలి, ప్రేమ ఎక్కువ ఆమెకు! అభం శుభం తెలియని ఆ జంతువులు నిర్లక్ష్యానికి గురవడం, ఆకలికి అలమటించిపోవడం, నిలువ నీడలేక ఇబ్బందులు పడడం చూసి చలించిపోయేది. ఎలాగైనా వీటి సంరక్షణ బాధ్యతలు తాను తీసుకోవాలని భావించిన ముగ్ధ.. 17 ఏళ్ల వయసు నుంచే మూగజీవాల సంరక్షణకు నడుం బిగించింది. ఉద్యోగం వదులుకొని మరీ!

ఈ క్రమంలోనే వీధి కుక్కలు, పిల్లులు, ప్రమాదాలకు గురైన మూగజీవాల్ని అక్కున చేర్చుకొని వాటి కోసం ప్రత్యేకంగా నివాస స్థలాలు ఏర్పాటుచేసేది ముగ్ధ. ఇరుగుపొరుగు వారు, స్నేహితులు, ఇతర స్వచ్ఛంద సంస్థల నుంచి నిధులు సేకరించి వాటి కడుపు నింపడం, ఇతర కనీస సౌకర్యాలు సమకూర్చడం.. వంటివి చేసేది. ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగంలో స్థిరపడినా.. కొన్నాళ్ల పాటు అటు ఉద్యోగాన్ని, ఇటు మూగజీవాల సంరక్షణనూ బ్యాలన్స్ చేస్తూ వచ్చిందీ యానిమల్ లవర్. కానీ దీనివల్ల జంతు సంరక్షణపై పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నట్లు గమనించిన ముగ్ధ.. ఆపై ఉద్యోగాన్నీ వదిలేసి మూగజీవాల సంరక్షణకే తన పూర్తి సమయాన్ని కేటాయించింది. ఈ క్రమంలోనే 'హీలింగ్ సాథీ' అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించింది. కుక్కలు, పిల్లులు, ఇతర మూగజీవాలకు నివాస స్థలాలు ఏర్పాటుచేయడం, ఆహారం అందించడం, ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం.. వంటివి ఈ ఎన్జీవో విధులు. అంతేకాదు.. ప్రత్యేక అవసరాలున్న జంతువులు, వివిధ ప్రమాదాల్లో గాయాల పాలైన మూగజీవాల్ని అక్కున చేర్చుకొని.. వాటికి తగిన చికిత్స అందించి అమ్మగా సాకుతోందీ పెట్ లవర్. ఇక మూగజీవాల సంరక్షణపై అందరిలో అవగాహన కల్పించడానికి పలు కార్యక్రమాలూ నిర్వహిస్తోంది ముగ్ధ.

**పెళ్లి దుస్తులపై ప్రత్యేకంగా!**

ఇలా ఇప్పటివరకు సుమారు రెండు వేలకు పైగా మూగజీవాల్ని కాపాడి వాటి సంరక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తోంది ముగ్ధ. అంతటితో ఆగకుండా వాటిపై తనకున్న ఇష్టాన్ని ఇటీవలే మరో రూపంలో బయటపెట్టింది. ఈ మధ్యే పెళ్లి పీటలెక్కిన ముగ్ధ.. ఇన్నేళ్లుగా తాను కాపాడిన మూగజీవాల్నీ తన పెళ్లిలో భాగం చేయాలనుకుంది. ఈ క్రమంలోనే ఓ వినూత్న ఆలోచన చేసింది. ఎరుపు రంగు భారీ ఎంబ్రాయిడరీ లెహెంగాలో నవవధువుగా ముస్తాబైన ఈ పెట్ లవర్.. అదే రంగు షీర్ వెడ్డింగ్ వెయిల్‌ను ధరించింది. అయితే దానిపై తాను కాపాడిన కుక్కలు, పిల్లుల బొమ్మల్ని గోల్డ్ జరీతో ఎంబ్రాయిడరీ చేయించుకుంది. ఇదిలా ఉంటే.. పెళ్లి మండపంలోకి నడిచొచ్చే క్రమంలో తెలుపు రంగు చద్దర్ దుపట్టాను ఎంచుకున్న ఆమె.. దానిపై తాను కాపాడిన మూగజీవాల పాదాల అచ్చుల్ని ముద్రించుకొని ప్రత్యేకంగా కస్టమైజ్ చేయించుకుంది. 'ప్రేమ, ఐకమత్యంతోనే మూగజీవాల్ని కాపాడచ్చ'న్న సందేశం వచ్చేలా ఎంబ్రాయిడరీతో హంగులద్దింది ముగ్ధ.

**యాక్సెసరీస్‌పై ఇలా!**

అంతేకాదు.. ఇక చేతికి అలంకరించుకున్న కలీరాల్నీ తనకిష్టమైన కుక్కలు, పిల్లుల ముఖాలు-పాద ముద్రలు, తన పెట్స్ పేర్లతో ప్రత్యేకంగా డిజైన్ చేయించుకుంది. ఇక తన పెళ్లిలో అన్నింటికంటే హైలైట్ అయిన విషయం ఏంటంటే.. తాను మొదట కాపాడిన టార్జాన్ అనే కుక్క చేతుల మీదుగా వెడ్డింగ్ రింగ్స్ అందుకొని.. వధూవరులు వాటిని ఒకరికొకరు తొడిగించుకోవడం విశేషం. ఇలా తన వివాహంలో మూగజీవాలపై తనకున్న అమితమైన ప్రేమను చాటుకుంది ముగ్ధ. ఆమె వినూత్న ఆలోచన చూసి పెళ్లికొచ్చిన వారంతా ఆమెను అభినందించారు. మరోవైపు తన పెళ్లిలో మూగజీవాలకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని వీడియోగా చిత్రీకరించి ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా.. నెటిజన్లూ ఈ పెట్ లవర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ వీడియోను మీరూ చూసేయండి!

## రెవెన్యూ లైసెన్స్డ్ సర్వేయర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నియమించాలి



**హైదరాబాద్, మే 26, ( సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ రెవెన్యూ లైసెన్స్ సర్వేయర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నియమించాలని తెలంగాణ రెవెన్యూ లైసెన్స్ పొందిన సర్వేయర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగరా రమేష్, ప్రధాన కార్యదర్శి కొమ్ము శేఖర్ లు డిమాండ్ చేశారు. సర్వేయర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రెవెన్యూ లైసెన్స్ పొందిన సర్వేయర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగరా రమేష్, ప్రధాన కార్యదర్శి కొమ్ము శేఖర్ లు మాట్లాడుతూ... జూన్ 2వ తేదీలోపు అన్ని లైసెన్స్ సర్వేయర్లను విధుల్లోకి తీసుకుని, కనీసం రూ.30,000 వేతనంతో ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వేయర్ లైసెన్స్‌ను పునరుద్ధరణ విధానం కాకుండా శాశ్వతంగా అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. లైసెన్స్ సర్వేయర్ల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాలుగా నిర్ణయించాలని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా, సమయం వృథా కాకుండా, వారి గ్రామ పంచాయతి కార్యాలయంలోనే సర్వే దరఖాస్తు చేసుకునే విధానాన్ని తీసుకురావాలన్నారు. కమిషన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ప్రతి సర్వేయర్‌కు హెల్త్ కార్డు జారీ చేయాలని, ప్రతి రెండు గ్రామ పంచాయతీలకు ఒక సర్వేయర్‌ను నియమించాలని, ప్రతి రెండు గ్రామ పంచాయతీలకు ఒక డీజీపీఎస్ (డిజిపిఎస్ ) సర్వే మిషన్‌ను అందించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం అంతటా వెంటనే రీ-సర్వే చేపట్టాలని అన్నారు. ఈ ధర్నాలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రంగు శివకుమార్, కార్యదర్శిలు ఏడుగాని బాలకృష్ణ, ఊరడి సతీష్, కోశాధికారి పుల్లూరి రాకేష్, రాష్ట్ర కన్వీనర్ డి.సందీప్, అధికార ప్రతినిధి దేవునూరి రాజు, న్యాయ సలహాదారులు చెట్టబోయిన సందీప్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, విదీష్ నాయక్, ఉదయ్ కిరణ్, జగన్నాథ్, పోతరాజు రాజు, ఎం.సందీప్, అరవింద్, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిధులు లేక నిలిచిపోయిన ఆర్డీవో కార్యాలయం



**ఏటూరునాగారం, మే 26, (సాక్ష్యం) :** ఏటూరునాగారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డులో ఆర్డీవో కార్యాలయం పనులు చేపట్టి మూడేళ్ళు గడిచినా పూర్తికాకపోవడం పై మండల ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. పాలనా వ్యవస్థ కుదుట పర్చడానికి 2023 అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడపడానికి మంత్రి సీతక్క తీసుకున్న నిర్ణయం ఏటూరునాగారం డివిజన్. డివిజన్ గా ప్రతిపాదించిన అనంతరం పాత తహశీల్దార్ కార్యాలయాన్ని కూల్చేసి నూతన భవన నిర్మాణం కోసం సుమారు 60 లక్షల నిధులతో ప్రారంబించారు. ఐతే పనులు ప్రారంబించిన సదరు కాంట్రాక్టర్ ఆ నిధులతో తహశీల్దార్ కార్యాలయం పూర్తి చేయాల్సి ఉండగా తిరిగి ఆర్డీవో కార్యాలయానికి ప్రణాళిక రూపు దిద్దడంతో మరింత భవన నిర్మాణా పరిణామం పెరిగడంతో మరిన్ని నిధులు మంజూరు చేయాల్సి ఉంది. దీంతో నిధులు మంజూరు కాక అర్ధాంతరంగా పనులు నిలిపివేశాడు కాంట్రాక్టర్. రెవెన్యూ పాలనా విదానాన్ని ఏజెన్సీ ప్రాంత వాసులకు మరింత దగ్గరకు తీసుకువచ్చిన ప్రభుత్వం పై హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు ఆర్డీవో కార్యాలయం పనులకు నిధులు మంజూరు చేయక ఆలస్యం జరగడం తో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సీతక్క ప్రత్యేక చోరవ చూపి ఆర్డీవో కార్యాలయ నిర్మాణ పనులకు కావాలసిన నిధులు త్వరగా మంజూరు చేసి నూతన భవన ప్రారంబోత్సవం చేసి ఏజెన్సీ ప్రాంత వాసులకు అందుబాటులో ఆర్డీవో అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలని ఏటూరునాగారం డివిజన్ మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, నూగురు వెంకటాపురం మండల వాసులు కోరుచున్నారు.

## రాయపర్తిలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు
- వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య




**రాయపర్తి, మే 26, (సాక్ష్యం):** వర్ధన్నపేట సర్కిల్ పరిధిలో గల రౌడీషీటర్లకు రాయపర్తి పోలీస్ స్టేషన్‌లో ఉన్నతధికారుల ఆదేశాలమేరకు వర్ధన్న పేట ఏసిపి అంబటి నర్సయ్య ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏసిపి అంబటి నర్సయ్య తెలిపారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లకు భవిష్యత్తులో ఎటువంటి నేర కార్యకలాపాల్లో పాల్గొన రాదని, సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ మంచి పౌరులుగా జీవించాలని సూచించారు. నేర కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో చిన్న చితుక పంచాయితీ లు జరుగుతే ఆసరాగా చేసుకోని ప్రజల్లో భయాందోళనలు కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాల నియంత్రణ కోసం పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఐ కొమ్మూరి శ్రీనివాస్, వర్ధన్నపేట ఎస్సై సాయి బాబా, జఫర్ ఘడ్ ఎస్సై రామారావు, రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్, ఎచ్ సి బండి సుధాకర్, పిసీ లు తూల్ల సంపత్, సుమన్, అనిల్ కుమార్, ప్రవీణ్, సునీత, నవ్య, తదితరులు పాల్గున్నారు.

### టేకుల తండా దుర్గమ్మ
## గుడి నిర్మాణానికి 10 వేల విరాళం

- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, మే 26, (సాక్ష్యం):** రాయపర్తి మండలం ఊకల్ గ్రామ శివారు టేకులతండా దుర్గమ్మ గుడికి 10 వేల విరాళాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. స్థానిక నాయకులు, గ్రామ పెద్దల విన్నపం మేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు టేకులతండా దుర్గమ్మ గుడి నిర్మాణానికి ఈ సహకారం అందించినట్లు తెలిపారు. ఈ సహాయంను ఆలయ కమిటికి అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, స్థానిక నాయకులు అయిన కృష్ణమూర్తి అయ్యగారు, అజ్మీరా నాగేందర్, కిషన్, హరిసింగ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు..

### 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.87 లక్షల కోట్ల
## చారిత్రక టర్నోవర్‌ను సాధించిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు

- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉత్పత్తి, అమ్మకాలు, ఉపాధి రంగాల్లో ఖాదీ గ్రామీణ పరిశ్రమల విశేష పురోగతి






**హైదరాబాద్, మే 26, ( సాక్ష్యం న్యూస్ ) :** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి, అమ్మకాలు , ఉపాధి కల్పన రంగాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. గాంధీ దర్శన్, రాజ్‌ఘాట్, న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేవీఐసీ ఛైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ విడుదల చేసిన తాత్కాలిక గణాంకాల ప్రకారం, ఖాదీ , గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల టర్నోవర్ తొలిసారిగా రూ.1.87 లక్షల కోట్ల మార్కును దాటింది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ.31,154 కోట్లుగా ఉన్న ఖాదీ , గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల అమ్మకాలు, 2025-26 నాటికి రూ.1,87,105 కోట్లకు చేరుకుని 501 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఇదే కాలంలో ఉత్పత్తి రూ.26,109 కోట్ల నుండి రూ.1,25,296 కోట్లకు పెరిగి 380 శాతం వృద్ధిని సాధించింది. ఉపాధి కల్పనలో కూడా 56 శాతం వృద్ధి నమోదై, ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 1.30 కోట్ల నుండి 2.04 కోట్లకు పెరిగింది. ఈ విజయాలకు మహాత్మా గాంధీ ఆశయాలు, గ్రామీణ కళాకారుల కృషి , 'ఆత్మనిర్భర్ భారత్', 'వోకల్ ఫర్ లోకల్', 'లోకల్ టు గ్లోబల్' వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రధాన కారణమని మనోజ్ కుమార్ పేర్కొన్నారు. ఖాదీ ఇప్పుడు కేవలం సంప్రదాయ ఉత్పత్తి మాత్రమే కాకుండా, స్వావలంబనతో కూడిన నూతన భారతానికి ప్రతీకగా మారిందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఖాదీ వస్త్రాల రంగంలో కూడా గణనీయమైన పురోగతి నమోదైంది. 2013-14లో రూ.811 కోట్లుగా ఉన్న ఖాదీ ఉత్పత్తి, 2025-26 నాటికి రూ.3,974 కోట్లకు చేరుకోగా, అమ్మకాలు రూ.1,081 కోట్ల నుండి రూ.7,869 కోట్లకు పెరిగి 628 శాతం వృద్ధిని సాధించాయి. గ్రామీణ పరిశ్రమల రంగం కూడా ఉత్పత్తి , అమ్మకాలలో విశేష పురోగతి సాధించింది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో 66,494 కొత్త యూనిట్లు స్థాపించబడి, 7.31 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి. మహిళా సాధికారతలో భాగంగా, వివిధ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన వారిలో సుమారు 59 శాతం మహిళలే ఉన్నారు. ఖాదీ కళాకారులకు చెల్లించే పారితోషికం కూడా గణనీయంగా పెరిగింది. 2013-14లో ఒక్క హాంక్‌కు రూ.4గా ఉన్న పారితోషికం ప్రస్తుతం రూ.15కు పెరిగి సుమారు 275 శాతం వృద్ధిని నమోదు చేసింది.

## ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డితో అమలు చేయించు

- లేదంటే ఖర్గే మీ ఇంటి ముందు ధర్నా చేస్తం
- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు



**హైదరాబాద్, మే 26, ( సాక్ష్యం న్యూస్ ):** ఖర్గే గారూ.. ఏం చేస్తవో నీ ఇష్టం... ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించింది నువ్వే కాబట్టి అమలు చేయమని రేవంత్ రెడ్డికి చెప్పు.. లేదంటే నాలుగు రైళ్లు వేసుకొని ఢిల్లీ వస్తాం..మీ ఇంటి ముందు ధర్నా చేస్తం, పోరాటం చేస్తామని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. చేవెళ్ల రిజర్వేషన్ అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని వ్యతిరేకిస్తూ... గిరిజనుల హక్కులను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందని లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా మాజీ మంత్రి హరీష్ రావు హాజరై మాట్లాడుతూ... చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీలను కాంగ్రెస్ పార్టీ దగా చేసిందని విమర్శించారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని రేవంత్ మోసం చేసిండన్నారు. 50 వేల ఎకరాల ఎస్సీ, ఎస్టీ భూములను గుంజుకున్న దుర్మార్గ ప్రభుత్వం అని అన్నారు. తిరగబడిన లంబాడీ బిడ్డలకు బేడీలు వేసి జైళ్లకు పంపిండు రేవంత్ రెడ్డి అని, కొడంగల్ లంబాడి బిడ్డలు రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి కడుతరని హరీష్ రావు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్ల పేరిట మోసం చేయడం తప్ప, రూపాయి ఇచ్చింది లేదన్నారు. సేవాలాల్ మహరాజ్‌ను కాంగ్రెస్ పార్టీ అవమానపరిచిందన్నారు. ముప్పై నెలల్లో సేవాలాల్ కార్పొరేషన్, కొమురం భీం కార్పొరేషన్, ఏకలవ్య కార్పొరేషన్ కు ఒక్క రూపాయి కూడా రేవంత్ రెడ్డి విడుదల చేయలేదని విమర్శించారు. గిరిజనుల హక్కులను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్ నుంచి మొదలైన పోరాటం ప్రతి తండాకు చేరాలన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయకుంటే ఢిల్లీ వెళ్లి ఖర్గే ఇంటి ముందు ధర్నా చేస్తమని హరీష్ రావు హెచ్చరించారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... చేవెళ్ల రిజర్వేషన్ విషయంలో గిరిజనులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ధర్నాలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు రాంబల్ నాయక్, చందర్ నాయక్, కోటియా నాయక్, భరత్ చౌహాన్ నాయక్, అశోక్ నాయక్, బిక్షం నాయక్, దశరథ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ పరిధిలో ఫారెస్ట్,
## అసైన్డ్ రైతుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- అర్హులైన రైతులందరికీ న్యాయం డాక్టర్ భూక్య మురళి నాయక్



**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ ( మే 26):** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మహబూబాబాద్ నియోజకవర్గం నెల్లికుదురు, ఇనుగుర్తి, కేసముద్రం, గూడూరు, మహబూబాబాద్ మండలాల పరిధిలో ఫారెస్ట్, రెవెన్యూ, అసైన్డ్ వ్యవసాయ భూముల పరిష్కార సమన్వయ సమావేశం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, లఅధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్ , తహసిల్దార్లు, ఏడి సర్వే ల్యాండ్ తదితరులు






పాల్గొన్నారు,ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ఫారెస్ట్ అసైన్డ్ భూ సమస్యల పరిష్కారం కోసం మండల రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని పరిష్కరించాలని తద్వారా పేద ప్రజల మనసుల్లో అధికారులు ఉంటారని తెలిపారు, అందుకు కలెక్టర్ గారు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు,జెన్ సిపాయి భూములు మొదటి వార్ లో తరతరాల నుండి వారికి



వచ్చాయని , అట్టి మండలాలు నెల్లికుదురు, నరసింహ గూడెం సుమారు 250 ఎకరాలు ఉంటాయన్నారు, అలాగే సీతానగారం, గుండెంగా, ముడుపుగల్, నారాయణపురం, నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి చిన్న చిన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కోర్టులో ఉన్న భూ సమస్యల కోసం కలెక్టర్ గారు హైదరాబాద్ స్థాయి, భూ పరిపాలన కమిషనర్ గారిచే చర్చించి ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్రస్థాయిలో జాయింట్ సర్వే నిర్వహించి అర్హులైన నిరుపేద వారికి అందించాలని ఆయన కోరారు,గతంలో రైతులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని నిజమైన లబ్ధిదారులు ప్రస్తుతం ఉన్నారని వారిని మాత్రమే గుర్తించాలని, పేద ప్రజలకు సహాయం చేస్తే ఉద్యోగ తృప్తి లభిస్తుంది అని ఎమ్మెల్యే తెలిపారు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఫారెస్ట్, రెవెన్యూ రైతుల భూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల వారు జాయింట్ సర్వే నిర్వహించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, సూచించారు,పని ఒత్తిడి ఉన్న గాని ప్రత్యేకంగా ఈ భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన నిరుపేదలకు పట్టాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం తరఫున కృషి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు,ఈ సమావేశంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి,రెవెన్యూ, సర్వే సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి ముంపు బాధితులను ఆదుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరావు



**ఏటూరునాగారం, మే 26, (సాక్ష్యం) :** భూములకు రక్షణ కల్పించేంత వరకు ఉద్యమిస్తామని, శాశ్వత పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు మంగళవారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటూరునాగారం మండలంలోని ముళ్లకట్ట నుంచి రామన్నగూడెం వరకు ఉన్న కోట్లాది రూపాయలు విలువ చేసే వ్యవసాయ భూములు గోదావరి నీటి గర్భంలో కలిసిపోతుందన్నారు. ప్రతి వర్షాకాలంలో నీటి వరద వల్ల వేలాది మంది రైతులు వ్యవసాయాన్ని కోల్పోవడంతోపాటు వారి విలువైన భూములు నీటిలో కలిసిపోవడం జరుగుతుందన్నారు. గోదావరి వరదకు ప్రతి ఏటా మట్టి ఒర్లిపోయి వ్యవసాయ బోర్లు సైతం కాలగర్భంలో కలిసిపోవడం బాదాకరం అన్నారు. పాద యాత్ర చేపడుతాం. గోదావరి నది ప్రహావానికి ఒర్లిపోతున్న వ్యవసాయ భూముల రక్షణ కోసం ముళ్ల కట్ట నుంచి రామన్నగూడెం వరకు పాద యాత్ర చేపడుతామని లక్ష్మీనర్సింహరావు అన్నారు. భూముల రక్షణ కోసం కాంక్రీట్ వాల్ నిర్మించాలని రైతులతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఏటూరునాగారం నుంచి హైదరాబాద్ వరకు కూడా పాదయాత్ర చేసేందుకు వెనుకాడబోమన్నారు. జూన్ మాసంలో అనేక ఉద్యమాలకు కార్యచరణ చేపడుతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి వరదకు కోల్పోత్తున్న భూములకు రక్షణ కల్పించాలని, లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉద్యమాలతోనే సమాధానం చెబుతామన్నారు. రైతుల కష్టాలు రైతు బిడ్డగా నాకు తెలుసునని, వేలాది ఎకరాలు భూమి గోదావరిలో కలిసిపోతున్నా ఇరిగేషన్‌శాఖ, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అసవరం అయితే మంత్రి సీతక్కను కలిసి సమస్యను వివరించుతామన్నారు. రైతుల కోసం ఎలాంటి బేషాజాలకు పోయేది లేదని, సమస్య పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎగ్గడి కోటయ్య, సాయిని మహేష్, అల్లి చిట్టి, ఆకుల రోషయ్య, బీఆర్ఎస్ నాయకులు వలిబాబా, యలవర్తి శ్రీనివాస్, కావిరి చిన్ని కృష్ణ, తాడూరి రఘు, తాటి కృష్ణ, కూనూరు అశోక్, దడిగల సమ్మయ్య, తుమ్మ మల్లారెడ్డి, గడదాసు సునీల్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

### భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్



**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ – భూపాలపల్లి, మే 26 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కాళేశ్వరంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. బాల్య వివాహం చట్టవిరుద్ధమని, ఇది పిల్లల హక్కులను ఉల్లంఘించే సామాజిక దురాచారమని తెలిపారు. పిల్లలకు విద్య, ఆరోగ్యం సురక్షితమైన భవిష్యత్తు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చట్ట ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం జరగాలని తెలిపారు. బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలు, చదువు నిలిచిపోవడం, గృహ హింస పేదరికం పెరిగే ప్రమాదం ఉందని వివరించారు. భారతదేశంలో అమల్లో ఉన్న "బాల్య వివాహాల నిషేధ చట్టం--2006" ప్రకారం బాల్య వివాహాలు నిర్వహించిన వారిపై రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.1,00,000 వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098 చైల్డ్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి,భరోసా ఎస్ఐ స్వప్న కుమారి,సీడీపీఓ,అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

### నూతనంగా గ్రామ పంచాయతీ కార్యాలయం,

## అంగన్వాడి కేంద్రంనీ ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ – భూపాలపల్లి, మే 26 :**



భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలం చింతకుంట రామయ్యపల్లి గ్రామంలో ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధుల రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవన కార్యాలయాన్ని అదేవిధంగా, మొగుళ్ళపల్లి మండలం రంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మటిక సుజాత రవీందర్, పంచాయతీరాజ్ ఈఈ,మండల తహసీల్దార్, ఎంపిడిఓ,మండల పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మధువంశీ ,పంచాయతీ రాజ్ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి మల్లీశ్వరి, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ పై స్పష్టత ఇవ్వాలి

- బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్



**మాడుగులపల్లి మే 26 సాక్ష్యం;** ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆ తర్వాతనే విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఫీజు రియంబర్స్మెంట్ పై స్పష్టత ఇవ్వకుండానే తెలంగాణ ప్రభుత్వం ఈనెల 27 నుంచి ప్రభుత్వం కౌన్సిలింగ్ జరపటాన్ని బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ మంగళవారం తీవ్రంగా ఖండించారు.గత నాలుగు సంవత్సరాల నుంచి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం సరికాదని అన్నారు. వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసి పాత పద్ధతి ప్రకారం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రాయపర్తి చెక్ పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ

- సిబ్బందికి పలు సూచనలు ఇచ్చిన ఏసిపి



**రాయపర్తి, మే 26, (సాక్ష్యం):** వరంగల్ ఖమ్మం రాష్ట్ర రహదారి పై రాయపర్తి పోలిస్టేషన్ సమీపంలో ఉన్న చెక్ పోస్ట్ ను వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలని. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పోలీస్ వాహనాలతో సహా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన వాహనాలను సైతం తనిఖీ లు చేపట్టాలని చెప్పారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నిషేధిత పదార్థాలు, నగదు అక్రమ రవాణా, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై నిఘా ఉంచాలని ఆయన పేర్కొన్నారు. తనిఖీల సమయంలో వాహనదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సీపీ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను వెంటనే అదుపులోకి తీసుకొని పూర్తి వివరాలు రాబట్టాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అవసరమైతే సాంకేతిక పరికరాల సాయంతో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. చెక్ పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ భద్రత విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఏసిపి వర్ధన్న పేట సిఐ కొమ్మూరి శ్రీనివాస్, వర్ధన్నపేట ఎస్సై సాయి బాబా, జఫర్ ఘడ్ ఎస్సై రామారావు, రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

## ఆంజనేయ స్వామికి ఆకు పూజ

**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్...** యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమం తుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## సోలార్ విద్యుత్ పథకాలు వినియోగించుకోవాలి

**ఏటూరునాగారం, మే 26, (సాక్ష్యం) :** ములుగు జిల్లా రెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం సూర్య ఘర్ యోజన,పీఎం కుసుమ్ పథకాలపైన ములుగు జిల్లా కేంద్రంలో రైతులు,గ్రామస్తులు,వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, డిస్కమ్ లకు సరఫరా చేసి ఆదాయం పొందే మార్గాలను వివరించారు. అనంతరం పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలకు సంబంధించిన స్క్రీన్ షో ను కార్యక్రమానికి హాజరైన రైతులు,స్థానికులు,వ్యాపారస్తులు వీక్షించారు. ఈ సందర్భంగా రెడ్కో జిల్లా మేనేజర్ రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం సూర్య ఘర్,పీఎం కుసుమ్ పథకాలపైన రైతులు, వ్యాపారస్తులు, స్థానికులకు అవగాహన కల్పించామని, సోలార్ విద్యుత్ ఇన్స్టలేషన్ చేసుకొని, వినియోగం తర్వాత 80 శాతం వరకు డిస్కం లకు సరఫరా చేసి ఆదాయం పొందవచ్చని వివరించామని తెలిపారు. అలాగే సోలార్ విద్యుత్ ఇన్స్టలేషన్ లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని వినియోగించుకోవాలని కోరారు. పీఎం కుసుమ్ ద్వారా రైతులు పెద్దఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి మంచి స్థిరమైన ఆదాయాన్ని పొందే వీలుందని తెలిపారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ తాము సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నామని, దాదాపు తమ మిల్లులకు 80 శాతం మేర విద్యుత్ బిల్లు ఆదా అవుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు వర్తక సంఘం అధ్యక్షుడు సిరికొండ బలరాం, రైతులు, వ్యాపారస్తులు, స్థానికులకు పాల్గొన్నారు.




# ఘనంగా మహిళ వారోత్సవాలు

- బాల్యవివాహాలు నేరం
- సిడిపిఓ చంద్రకళ, సర్పంచ్ బ్రాహ్మల రోజా

**మాడుగులపల్లి మే 26 సాక్ష్యం;** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల మాడుగులపల్లి మండలంలోని గజాలాపురం గ్రామ పంచాయతీలో మంగళవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలు 25 మే నుండి జూన్ 1 వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా మహిళా వారోత్సవాలు అంగన్వాడీ పరిధిలో సిడిపిఓ చంద్రకళ అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ బాల్య వివాహము బతుకు ఆగము అనే నినాదం సోషల్ మీడియా,పోస్టర్,ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయడం బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు.గ్రామపంచాయతీ నుండి బాల్య



వివాహాలు చేయరాదు అనే తీర్మానం ఇవ్వాలని కూడా చెప్పటం జరిగింది. అనంతరం సర్పంచ్ బ్రహ్మల రోజా,ఉప సర్పంచ్ ఉగ్గిడి సత్యనారాయణ, మాట్లాడుతూ బాల్య వివాహరహిత గ్రామంగా చేయడానికి తమ వంతు కృషి చేస్తాం అన్నారు చైల్డ్ ప్రొటెక్షన్ నుండి లీగల్ ఆఫీసర్ వెంకన్న మాట్లాడుతూ బాలలకు చదువుకోవాలని స్వయం శక్తితో ఎదగాలని 18 ఏళ్ల లోపు పెళ్లిళ్లు చేసుకోరాదని వాటి వల్ల కఠినమైన శిక్షలు ఉంటాయని బాలలకు ఎంతో మనోధైర్యాన్ని ఇస్తూ 1098 మీకు ఎంతో సహాయకారిగా పనిచేస్తుంది అని చైల్డ్ మ్యారేజ్ కానీ ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే నెంబర్ కి ఫోన్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జి.లక్ష్మి, ఐసిపిసి కౌన్సిలర్ రమణి, అంగన్వాడి టీచర్ జానకమ్మ,ఆయా ఆశ వర్కర్ కిషోర్ బాలికలు గ్రామ పెద్దలు గర్భిణీ బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## బడి మానేసిన విద్యార్థులను గుర్తించేందుకే ఎమ్మార్పీఎస్ గో టూ విలేజ్

- ఎంఎస్పి జాతీయా నాయకులు వేల్పుల సూరన్న

**రాయపర్తి, మే 26, (సాక్ష్యం):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి పల్లెలో గోటు విలేజ్ కార్యక్రమం చేపడుతున్నట్లు ఎంఎస్పి జాతీయ నాయకులు, రాయపర్తి మండల ఇంచార్జ్ వేల్పుల సూరన్న తెలిపారు. మంగళవారం రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ ఆధ్వర్యంలో గోటు విలేజు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఎస్ పి జాతీయ నాయకులు మరియు రాయపర్తి మండల ఇంచార్జ్ వేల్పుల సూరన్న విచ్చేసి మాట్లాడారు. గోటు విలేజ్ కార్యక్రమంలో భాగంగా మాదిగ మాదిగ ఉపకుల యువతి యువకులు వర్గీకరణ పలాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మే 25 వ తేదీ నుండి జూలై 5వ తేదీ వరకు గోటు విలేజ్



కార్యక్రమం ఎస్సీ వర్గీకరణ సాధించుకున్న నేపథ్యంలో జనాభా తమాషా ప్రకారం వచ్చిన రిజర్వేషన్ ఫలాలను జాతికి అందించడంలో జాతి నాయకులు ప్రతి విలేజ్ కెళ్ళి మాదిగ విద్యార్థి విద్యార్థులతో విద్య ఉద్యోగం రాజకీయం చైతన్య పరుస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తూ విద్యార్థులు అందరినీ బడి బాట కార్యక్రమం ప్రోత్సహించాలని అన్నారు, బడి మానేసిన విద్యార్థులను తల్లిదండ్రులకు నచ్చజెప్పి బడిలో చేర్పించాలని చదువు అనేది మనకు ముఖ్యమని చదువును కొనసాగే విధంగా ప్రోత్సహించాలని అన్నారు పద్మశ్రీ గౌ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందుకు అనుగుణంగా మధ్యలో చదువులు ఆపేసిన మాదిగ విద్యార్థి విద్యార్థులందరికీ తక్షణమే బడిబాట పట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ, వశపాక మహేందర్, వశపాక విజయ్ ,కొమురయ్య, వశపాక జస్విత్,వశపాక సన్నీ, వశపాక అన్వేష్, బరిగల దుర్గన్న, రాజు, వశపాక రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జికె ఫౌండేషన్

- 50 కేజీల బియ్యం అందించిన ప్రతినిధులు

**రాయపర్తి, మే 26,(సాక్ష్యం):** ఆపదలో ఉన్న నిరుపేద బాధితుల కుటుంబాలను ఆదుకున్నప్పుడే మానవత్వం చాటుకున్నట్టు అని నిరూపించిన జికె ఫౌండేషన్ ప్రతినిధులను పలువురు అభినందిస్తున్నారు. వివరాల్లోకి వెళ్లగా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనికి చెందిన గారే వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. వెంకన్న కు భార్య,ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న జికె ఫౌండేషన్ చైర్మన్ గారే వెంకటేష్ మంగళవారం వెంకన్న చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50



కేజీల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గారే సందీప్, గారే శ్రీనివాస్, వార్డు మెంబర్లు గారే కళ్యాణి విష్ణు, గారే యాకుబ్, యూత్ సభ్యులు గారే వెంకన్న, గారే కుమార్, గారే బాబు, గారే మహేందర్, గారే మధు మాస్టర్, గారే భగత్, గారే రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మత్స్య సహకార సంఘం నామినేషన్లు



**కోదాడ, మే 26, (సాక్ష్యం)** కోదాడ మత్స్య సహకార సంఘం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగుతోందని ఎన్నికల అధికారి ఇందిరా మంగళవారం తెలిపారు. ఖానాపురం, వెంకట్రాంపురం, కోదాడ గ్రామాల పరిధిలోని 9 డైరెక్టర్ స్థానాలకు పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖానాపురం గ్రామం నుంచి శీలం నాగేంద్రబాబు, గుండపల్లి రామారావు డైరెక్టర్లుగా తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఇప్పటివరకు ఎస్సీ కేటగిరి నుంచి ముగ్గురు, జనరల్ కేటగిరి నుంచి 39 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా మొత్తం 41 నామినేషన్లు అందినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్న అధికారులు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు వేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని వెల్లడించారు.

## బాల్య వివాహల నిర్మూలనపై అవగాహన





**కోదాడ మే 26, (సాక్ష్యం)** గుడిబండ గ్రామంలో బాల్య వివాహల నిర్మూలనపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ బాల్య వివాహలు జరగ కుండా చూడాలని కోరారు. బాల్యవివాహాల వల్ల తీవ్రమైన నష్టాలు ఉన్నాయని, ఆడపిల్ల చట్టప్రకారం మేజర్ అయిన తర్వాత ఇష్టప్రకారమే వివాహం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా అంగన్వాడీ సూపర్ వైసర్ సంధ్య మేడం, అంగన్వాడీ టీచర్ వి ఓ ఏ లు, విద్యార్థినులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## 29న ఉచిత జాబ్ మేళా

- నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి
- బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు, మండల అధ్యక్షుడు

**పాలకుర్తి, మే26(సాక్ష్యం):** పాలకుర్తి నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 29న పాలకుర్తి మండలంలోని సోమేశ్వర కళ్యాణ మండపంలో భారీ ఉచిత జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడే ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని పేర్కొన్నారు. 10వ తరగతి నుండి పీజీ వరకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మరియు పాలకుర్తి మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి మీడియాకు వెల్లడించారు.

## వల్మిడి ఆలయ భూములు
# కౌలు వేలం ద్వారా 67 వేల ఆదాయం

**పాలకుర్తి , మే26(సాక్ష్యం):** మండలంలోని వల్మిడి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ భూముల కౌలు కాస్తూ వేలం ద్వారా ఆలయానికి రూ. 67 వేల ఆదాయం ఆదాయం వచ్చినట్లు ఆలయ భాగం లక్ష్మీప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వల్మిడి ఆలయ భూములు కౌలు కాస్తూ వేలం నిర్వహించారు. పాలకుర్తి మండలంలోని గూడూరు సర్వే నెంబర్, 639 లో 1-34 ఎకరాలకు రూ.7500, వల్మిడి లో సర్వేనెంబర్ 499 లో 2-13 ఎకరాలకు 13 వేలు,రాయపర్తి మండలం కేశవాపురం సర్వేనెంబర్ 157,158,159 లో 4-10 ఎకరాలకు రూ. 40 వేలు, కొడకండ్ల మండలం



లక్ష్మక్క పల్లి సర్వే నెంబర్ 180 సి,380 ఏ,380 ఏ లో2-35 రూ. 6500 ఆలయ భూముల కౌలు కాస్తూ వేలం ద్వారా ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. వేలం పాటలో కౌలు రైతులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలవడమే మా ధ్యేయం

### - ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, మే 26,(సాక్ష్యం):** పేదలు, నిస్సహాయులకు అండగా నిలవడమే మా ఫౌండేషన్ యొక్క నిరంతర ధ్యేయం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శాస్త్రబోయిన యాకయ్య తల్లి ముత్తమ్మ, పూస భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు. మంగళవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరపున ఒక్కో కుటుంబనికి 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క పూట తిండికి కష్టపడే వాళ్లకోసం ఒక్క పిలుపుతో మేమున్నాం అని పేదలకు అండగా నిలవడమే మా లక్ష్యం అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస



మధు, మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పుల్ల ఎల్లగౌడ్, దేశబోయిన ఉపేందర్, సోమన్న, నేరెళ్ల రాములు, కర్ర ప్రవీణ్ రెడ్డి ముఖ్య కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామస్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దు

### చిలుకూరు ఎస్సై హనుమాన్ నాయక్

**కోదాడ (సాక్ష్యం)మే 26,** ఎండిన వరి కొయ్యలకు రైతులు నిప్పు పెట్టకూడదని చిలుకూరు ఎస్సై హనుమాన్ నాయక్ అన్నారు. మంగళవారం పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, సైబర్ నేరాలపై, సీసీ కెమెరాల ఉపయోగం పై,రోడ్డు నియమ నిబంధనలపై, బాల్య వివాహాల నిర్మూలన పై, గంజాయి మత్తు పదార్థాలపై, షీ టీమ్స్ పై పటిష్టంగా పనిచేస్తున్నమని తెలిపారు. చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై





100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శ్రీను, వీరబాబు పోలీస్ కళా బృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, సత్యం,చారి,కృష్ణ,నాగార్జున, గురు లింగం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో ఆక్రమణల తొలగింపు

### - మిగతా చోట్ల కూడా ఇదే తరహా చర్యలు చేపట్టాలని కోరుతున్న నగర వాసులు

**వరంగల్,26 మే(సాక్ష్యం)** వరంగల్ నగరంలోని హెడ్ పోస్టాఫీస్ కూడలి నుంచి సీకేఎం ప్రసూతి ఆసుపత్రి వరకు ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ఏర్పాటు చేసిన పూల దుకాణాలను బల్దియా సిబ్బంది, పోలీసులు తొలగించారు. రోడ్డు ఆక్రమణల కారణంగా ఆసుపత్రికి వెళ్లే అంబులెన్సులు, గర్భిణీలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గతంలో సాక్ష్యం లో పాలకుల దృష్టిలో తీసుకెళ్లిన ఆలస్యంగా అయినా స్పందించి చర్యలు చేపట్టిన బల్దియా అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు.అయితే ఇదే తరహాలో పోచమ్మమైదాన్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రహదారిపై కూడా ఆక్రమణలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన రోడ్డుపై బండ్లు పార్కింగ్



చేయడం, మండిబజార్ పరిసరాల్లో కొన్ని హోటళ్ల ముందు రహదారినే ఆక్రమించడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ కూడా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ మండల నాయకులు

**రాయపర్తి, మే 26,(సాక్ష్యం):** రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన ఈరెడ్డి సీతారాం రెడ్డి నిన్న మృతి చెందగా వారి కుమారుడైన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరెడ్డి నర్సింహారెడ్డి, కుటుంబ సభ్యులను పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, కొలనపల్లి పిఏసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, కొండూరు గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న, నాయకులు. సీతారాంరెడ్డి లు పరామర్శించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ భూషీర, యూసఫ్ ఖాన్, వార్డ్ మెంబర్ బక్క రోజా ప్రశాంత్, కొమ్ము ప్రకాష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరిగాని వేణు గిరిగాని రాజు, గజ్జి రాజు, వేల్పుల రాంబాబు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ వెంకన్న, పంతంగి యాకయ్య,కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు..



# దుర్గమ్మ పండుగ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**వర్ధన్నపేట, మే 26,(సాక్ష్యం):** గ్రామీణ సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడేందుకేఈ పండుగలు సమాజానికి ఐక్యతను పెంపొందిస్తాయని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట మండలం రామ్ దాన్, (ఆర్డీ) తండ, ఇస్లావత్ తండా, లలో మంగళవారం నిర్వహించిన దుర్గమ్మ తల్లి పండుగ వేడుకల్లో అరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎంతో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించిన వేడుకలకు హాజరవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, కాగా దుర్గమ్మ తల్లి పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక,





మండల పట్టణ, ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 'మిలిటెంట్ యాక్టివిటీ ప్లాన్ చేయండి..లేకపోతే మనవైపు తిరిగి చూడట్లేదు'..

### బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ మే 26,(సాక్ష్యం):** బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిలిటెంట్ యాక్టివిటీ ప్లాన్ చేయండి.. అవసరమైతే సింగరేణి భవన్‌ను తగలబెట్టండి అంటూ బీఆర్ఎస్ అనుబంధం బొగ్గు గని కార్మికం సంఘం నేతలకు ఆయన పిలుపునిచ్చారు. ఇలా చేయకపోతే కార్మికులు తమవైపు చూడరని.. సప్ప సప్పగా ఆందోళనలు, రైలు రోకోలు చేస్తే ఫలితం ఉండదన్నారు. అవసరమైతే జైలుకు పోయి రండి.. ఓ కేసు నమోదైతే గోల్డ్ మెడల్ వచ్చినట్లు అని ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.బీఆర్ఎస్ నేత, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ బొగ్గు గని కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీబీజీకేఎస్‌కు కోల్ బెల్ట్ ఏరియాలో పూర్వ వైభం రావాలంటే.. ప్రెస్ మీట్లు పెట్టడం కాదు, మీటింగ్‌లు పెట్టడం, సోషల్ మీడియాలో పోస్టులు చేయడం కాదు.. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలంటూ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే సింగరేణి భవన్‌ను



తగలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.“మందమర్రి డివిజన్లో ప్రోగ్రా పెట్టుర్రి.. జీఎం ఆఫీసు కాలబెడదం. పోతేపోయింది ఓ నెల రోజులు పోయొత్తం. గోదావరిఖనిలో ఓ ప్రోగ్రాం పెట్టుర్రి.. ఈశ్వరన్నను ముందుపెట్టుర్రి.. కొత్తగూడెంలో రవనన్న ముందు పెట్టుర్రి.. కార్మికులు మనల్ని ఓన్ చేసుకోవాలె. వీళ్లు మన కోసం తన్లాడుతున్నరు, కొట్లాడుతున్నరు, లాఠీఛార్జీలు అవుతున్నయ్, కష్టపడుతున్నారు, కేసులు అయితున్నయ్, ఇబ్బందులు అయితున్నయ్.. మా కోసం కొట్లాడినందుకు వీళ్లను ఈ డివిజన్ నుంచి ఆ డివిజన్‌కు ట్రాన్స్‌ఫర్ చేసి పారేశిర్రు.. వీళ్లను జైళ్ల బెట్టిర్రు.. అని వాళ్లకు ఫీలింగ్ రావాలె. మన సంఘం మీద, నాయకత్వం మీద ఓనర్‌షిప్ మీద రావాలె” అని బాల్క సుమన్ వ్యాఖ్యానించారు. “మన ఏరియాల గన్ని రైల్వే లైన్లు ఉన్నయ్. కోసిపారేయిర్రి ఒక రోజు. రైలు రోకో అని పెట్టి రైలును కోసి పారేయిర్రి.. సీరియస్‌గా జెప్తున్నా. నేను అనే పాయింట్ ఏందంటే మీరు సీరియస్ యాక్టివిటీ తీసుకుంటే తప్పా మీ దిక్కు కార్మిక వర్గం తిరిగి చూడదు. నేను చెప్పేది వాస్తమా కాదా మీరే ఆలోచించుకోండి. కాంగ్రెస్ మూడేళ్ల పాలనలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు గట్టిగ కొట్లాడితే.. ఎంత గట్టిగ మాట్లాడితే మంచిది.. ఆందోళనలు, రాస్తారోకోలు, రైలు రోకోలు సప్ప సప్పగ చేస్తే నడవదు. కొంచెం గట్టిగ చేయాలె. గట్టిగ జేస్తే మన దిక్కు తిరిగి చూస్తరు, మనల్ని ఓన్ చేసుకుంటరు, మన దిక్కు అస్తరు. పోయి రండి ఓ 45 రోజులు జైలుకు. జైలుకు పోయి వస్తే.. ఓ కేసు అయితే గోల్డ్ మెడల్ వచ్చినట్లు ఫీల్ కావాలి తప్పితే భయపడొద్దు” అని బీఆర్ఎస్ నేత పిలుపునిచ్చారు.“మిలిటెంట్ యాక్టివిటీతో మనల్ని ఆ వర్గం ఓన్ చేసుకుంటుంది. వీళ్లను ఓడగొట్టినం, ఎమ్మెల్యేలను ఓడగొట్టినం, ప్రభుత్వాన్ని పోగొట్టినం. అయిన కూడా వీళ్లు మనసులో పెట్టుకోకుండా మన కోసం కొట్లాడుతున్నారు. వీళ్లే మన బిడ్డలు, కాంగ్రెస్, బీజేపీ పరాయి వాళ్లు అనే ఫీలింగ్ కార్మిక లోకాని వస్తది. కాబట్టి మిలిటెంట్ యాక్టివిటీని కూడా సీరియస్‌గా తీసుకోవాలె. అవసరమైతే సింగరేణి భవన్‌ను కాలబెట్టండి. ఆ సీరియస్‌నెస్ యాక్టివిటీలో కనబడితే తప్పితే కార్మికులు మనవైపు రారు. వడ్ల కోనుగోలు సమస్య విషయంలో రైతులు రోడ్ల మీదకు రావడం లేదు. భీమారంలో హైవే దిగ్బంధిస్తే ఐదుగురే రైతులు వచ్చారు. మిగతా 60-70 మంది మనోళ్లే. చెన్నూరులో కిష్టంపేట దగ్గర జాతీయ రహదారి మీద కూర్చుంటే నలుగురైదుగురే రైతులు, మిగతా 100 మంది మనోళ్లే. ఎవరూ వస్తలేరు. ధైర్యంగా ఎవరూ ముందుకు రావడం లేదు. వాళ్లు బయటకు రావాలంటే మనం మిలిటెంట్ యాక్టివిటీకి రూపకల్పన చేయాలె. దీని వల్ల మనకు దూరమైన వర్గాలు దగ్గరయితయి. అలుగుడు, గులుగుడు మొత్తం పీకుతయి. సంఘంలో రాజకీయాలు తగ్గుతయ్” అని బాల్క సుమన్ వ్యాఖ్యానించారు.

# ఏపీ పోలీసులు నోటీసులంటూ ప్రచారం

### తెలంగాణ డీజీపీని కలిసిన ప్రొఫెసర్ కే నాగేశ్వర్

**హైదరాబాద్ మే 26,(సాక్ష్యం):** గతవారం ఓ టీవీ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపాయి. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్‌లు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిశారని, ఆ సమయంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేయాలని అడిగితే, ఆయన కుదరదని చెప్పారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో జనసేన కార్యకర్తలు, నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేసులు పెట్టారు.ఆంధ్రప్రదేశ్ ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కే. నాగేశ్వర్‌పై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయనను అరెస్ట్ చేయడానికి ఏపీ పోలీసులు తెలంగాణకు వెళ్లారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అయితే, ఈ ప్రచారాన్ని ఏప్రీ ప్రభుత్వం ఇప్పటికే ఖండించిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో ఏపీ పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చినట్టు మరో వార్త గుప్పుమంది. ఇదిలా ఉండగా, తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రొఫెసర్ నాగేశ్వర్ మంగళవారం కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు



తీసుకోవాలని డీజీపీని కోరినట్లు తెలిపారు. పవన్ కళ్యాణను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు ప్రొఫెసర్ నాగేశ్వర్ గుర్తుచేశారు. ఈ క్రమంలో తనకు ఏపీ పోలీసులు నుంచి ఎలాంటి నోటీసులు రాలేదని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు, వారి నుంచి ఫోన్ లేదా వాట్సాప్ నుంచి ఎటువంటి కాల్స్ కూడా రాలేదన్నారు. పవన్ కళ్యాణ్ , ఇతరుల గురించి తాను చేసిన వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకున్నానని పేర్కొంటూ, ఆయన వాటిపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు. జనసేన కూడా దీనిని స్వాగతించిందని, దీంతో ఆ విషయం ముగిసిందని ఆయన అన్నారు.మే 19న 99టీవీలో ప్రసారమైన ఒక రాజకీయ చర్చా కార్యక్రమంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలతో వివాదం మొదలైంది. ఆ కార్యక్రమంలో, పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్‌తో సహా జనసేన పార్టీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అరెస్ట్ విషయంలో చర్య తీసుకోవాలని కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిశారని ఉన్నత స్థాయి వర్గాలను ఉటంకిస్తూ పేర్కొన్నారు. అంతేకాకుండా, అమిత్ షా బీజేపీ-టీడీపీ-జేఎస్పీ కూటమిని తాత్కాలికమైనదిగా అభివర్ణించారని, అదే సమయంలో జగన్ మోహన్ రెడ్డిని “దీర్ఘకాల మిత్రుడు”గా పేర్కొన్నారని ప్రొఫెసర్ నాగేశ్వర్ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఖండిస్తూ, నాదెండ్ల మనోహర్ వాటిని పూర్తిగా అబద్ధమని పేర్కొన్నారు. అటువంటి చర్చలు ఏవీ జరగలేదని స్పష్టం చేశారు. ఆ తర్వాత, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఇతర నాయకులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. దీంతో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ప్రొఫెసర్ నాగేశ్వర్, ఇతరులపై కేసులు నమోదుచేశారు.

# మావోయిస్ట్ అగ్రనేత నరహరి లొంగుబాటు

### రూ.45 లక్షలు రివార్డు అందజేసిన తెలంగాణ డీజీపీ

**హైదరాబాద్ మే 26,(సాక్ష్యం):** దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని శపథం చేసిన కేంద్రంలోని మోదీ ప్రభుత్వం.. భారీ ఎత్తున ఏరివేతకు ఆపరేషన్ కగార్ చేపట్టింది. దీంతో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఝార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని మావోయిస్టుల శిభిరాలు దాదాపు నేలమట్టమయ్యాయి. మావోలకు పెట్టని కోటల్లా ఉన్న బస్తర్ అడవుల్లోనూ వారి ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. రెండేళ్ల నుంచి జరుగుతోన్న వరుస ఎన్‌కౌంటర్‌లలో భారీ ఎత్తున మావోలు ప్రాణాలు కోల్పోగా.. వందల మంది లొంగిపోయారు. మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. అగ్రనేత, మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు పసునూరి నరహరి అలియాస్ సంతోష్, ఆయన భార్య ధనమ్మ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. మే 12న నరహరి దంపతులు లొంగిపోయినట్లు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ మంగళవారం ప్రకటించారు. గత 45 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉంటూ మావోయిస్ట్ పార్టీలో కీలక పాత్ర పోషించారు. జనజీవన స్రవంతిలో చేరిన నరహరి, ధనమ్మలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం



తరఫున నరహరికి రూ.25 లక్షలు, ధనమ్మకు రూ.20 లక్షల చెక్‌ను డీజీపీ అందజేశారు.తెలంగాణకు చెందిన నరహరి, ఝార్ఖండ్‌కు చెందిన ఆయన భార్య ధనమ్మ లొంగుబాటుకు సంబంధించి గత కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. కానీ, ఇప్పటి వరకు పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువరించలేదు. తాజాగా, దీనిని ధ్రువీకరించిన పోలీసులు.. వారిని మీడియా ముందుకు తీసుకొచ్చారు. నరహరి స్వస్థలం పాత వరంగల్ జిల్లా కాజీపేట మండలం సోమిడి గ్రామం. వరంగల్ ఎల్‌బీ కాలేజ్‌లో 1982లో డిగ్రీ చదువుతోన్న సమయంలోనే ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు. ఆయనపై రూ.25 లక్షల రివార్డు ఉంది. లొంగుబాటుకు ముందు ఆయన బిహార్-ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ ఇంఛార్జిగా, ఈస్ట్ రీజినల్ బ్యూరో (ఈఆర్‌బీ) ఇంఛార్జిగా, ఝార్ఖండ్ టెక్నికల్ డివిజన్ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. ఏపీలో గుంటూరుకు చెందిన పూనం ప్రస్తుతం రీజినల్ కమిటీ మెంబర్ హోదాలో ఉన్నట్లు సమాచారం. మావోయిస్ట్ పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక వేదికగా పరిగణించే కేంద్ర కమిటీ కొన్నేళ్లుగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో మావోల కంచుకోటలు బద్దలయ్యాయి. వరుస ఎన్‌కౌంటర్లు, అరెస్టులు, లొంగుబాట్లతో నక్సల్ సంఖ్య తగ్గిపోయింది. ఇప్పటికే పలువురు ముఖ్య నాయకులు ఎన్‌కౌంటర్లలో చనిపోగా, మరికొందరు లొంగిపోతున్నారు. ప్రస్తుతం నరహరి లొంగుబాటుతో కేంద్ర కమిటీలోని అత్యంత కీలక నేతలు మిసిర్ బెస్రా, గణపతి మాత్రమే మిగిలినట్లు భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా, 45 మంది నాయకులే అజ్ఞాతంలో ఉన్నారు.



## ఐపీఎల్ 2016 మ్యాజిక్
# రిపీట్ అవుతుందా?

ఐపీఎల్ 2026 లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగిసి ప్లేఆఫ్స్ సమరానికి తెరలేవడంతో క్రికెట్ లవర్స్ ఫైనల్ పోరు కోసం మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచి ఎలిమినేటర్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. ఈ సందర్భంలో ప్రతి ఒక్కరికీ పదేళ్ల కిందట ఆరెంజ్ ఆర్మీ సృష్టించిన ఒక అద్భుతమైన రికార్డు గుర్తుకు వస్తోంది. ఐపీఎల్ చరిత్రలో ఎలిమినేటర్ నుంచి వచ్చి కప్ కొట్టిన ఏకైక జట్టుగా హైదరాబాద్‌కు ఒక ప్రత్యేకమైన రికార్డు ఉంది. అయితే ఆ సీజన్‌లో హైదరాబాద్ ఎవరితో గెలిచింది, అసలు ఆ ప్లేఆఫ్స్ లెక్కలు ఏంటి, ఎవరెవరిని ఓడించుకుంటూ వచ్చి ఛాంపియన్‌గా నిలిచింది . ఐపీఎల్ 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ తన అద్భుత కెప్టెన్సీతో ముందుండి నడిపించాడు. కేవలం కెప్టెన్‌గానే కాకుండా ఆ సీజన్‌లో బ్యాట్‌తోనూ రికార్డు స్థాయి పరుగులతో వార్నర్ చెలరేగిపోయాడు. ఆ ఏడాది లీగ్ దశ ముగిసేసరికి హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. దీంతో ఫైనల్‌కు వెళ్లడానికి కేవలం ఒకే ఒక్క అవకాశం ఉండే అత్యంత కష్టమైన ఎలిమినేటర్ దారిలో సన్‌రైజర్స్ ప్రయాణం మొదలైంది. 2016 ప్లేఆఫ్స్‌లో భాగంగా హైదరాబాద్ జట్టు తన మొదటి మ్యాచ్‌ను ఢిల్లీ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ఆడింది. ఈ చావో రేవో ఎలిమినేటర్ పోరులో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 162 పరుగులు చేసింది. యువరాజ్ సింగ్ వేగంగా 44 పరుగులు చేసి జట్టుకు మంచి స్కోరు అందించాడు. ఆ తర్వాత లక్ష్య ఛేధనలో కోల్‌కతాను భువనేశ్వర్ కుమార్, హెన్రిక్స్‌ల బౌలింగ్‌తో కట్టడి చేసిన హైదరాబాద్ జట్టు, కేకేఆర్‌ను 140 పరుగులకే పరిమితం చేసింది. 22 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి క్వాలిఫైయర్–2లోకి అడుగు పెట్టింది. కోల్‌కతాను ఓడించిన జోష్‌లో ఉన్న హైదరాబాద్‌కు క్వాలిఫైయర్–2లో సురేష్ రైనా నేతృత్వంలోని గుజరాత్ లయన్స్ జట్టు ఎదురైంది. ఢిల్లీలోనే జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ లయన్స్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లకు 162 పరుగులు చేసింది. ఆ తర్వాత 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ జట్టు ఒక దశలో 117 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి తీవ్రమైన ఒత్తిడిలో పడింది. కానీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఒంటి పోరాటం చేస్తూ 58 బంతుల్లోనే 93 పరుగులు చేసి, మరో 4 బంతులు మిగిలి ఉండగానే జట్టును గెలిపించి ఫైనల్ బెర్త్ ఖరారు చేశాడు. ఇక 2016 మే 29న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన ఫైనల్ మ్యాచ్ ఐపీఎల్ చరిత్రలోనే ఒక క్లాసిక్‌గా నిలిచిపోయింది. విరాట్ కోహ్లీ భీకరమైన ఫామ్‌లో ఉన్న ఆర్సీబీని వారి సొంత మైదానంలో ఢీకొట్టడం అంటే అప్పట్లో మామూలు విషయం కాదు. ఈ హైవోల్టేజ్ ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు డేవిడ్ వార్నర్, బెన్ కటింగ్‌ల మెరుపులతో ఏకంగా 208 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఉత్కంఠ పోరులో చివరకు భువనేశ్వర్ కుమార్ అద్భుత బౌలింగ్‌తో ఆర్సీబీని కట్టడి చేసి 8 పరుగుల తేడాతో చరిత్రాత్మక విజయాన్ని, మొదటి ఐపీఎల్ ట్రోఫీని అందించాడు. అయితే పదేళ్ల తరువాత మళ్ళీ హైదరాబాద్ జట్టు అలాంటి పరిస్థితుల్లోనే ఫైనల్ సమరానికి సిద్ధమవ్వడం విశేషం. ఈ ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫైనల్ చేరడానికి సరికొత్త ఫైట్స్ రెడీగా ఉన్నాయి. ఆరెంజ్ ఆర్మీ తన మొదటి ఎలిమినేటర్ ఫైట్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో తలపడాల్సి ఉంటుంది. లీగ్ స్టేజ్‌లో హైదరాబాద్ బ్యాటర్లు భీకరమైన ఫామ్‌లో ఉన్నందున ఈ మ్యాచ్‌లో గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ ఈ మొదటి ఫైట్‌లో రాజస్థాన్‌పై గెలిస్తే, ఆ తర్వాత జరిగే క్వాలిఫైయర్ 2లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు లేదా గుజరాత్ టైటాన్స్ జట్లలో ఒకరితో హైదరాబాద్ పోరాడాల్సి ఉంటుంది. క్వాలిఫైయర్–1లో ఓడిపోయిన జట్టు ఇక్కడికి వస్తుంది కాబట్టి ఆ ఫైట్ ఎంతో ఆసక్తికరంగా మారనుంది. క్వాలిఫైయర్–2లో కూడా గెలిస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్ నేరుగా ఫైనల్‌లో అడుగు పెడుతుంది. అక్కడ టైటిల్ పోరులో మళ్లీ క్వాలిఫైయర్–1లో గెలిచి ఆల్రెడీ ఫైనల్‌లో వెయిట్ చేస్తున్న ఆర్సీబీ లేదా గుజరాత్‌తోనే హైదరాబాద్ ఫైనల్ ఫైట్ చేయాల్సి ఉంటుంది. అంటే ఈసారి కూడా కప్ కొట్టాలి అంటే హైదరాబాద్ బ్యాక్ టు బ్యాక్ మూడు భారీ మ్యాచ్‌లలో గెలవాల్సిందే. ఆనాడు డేవిడ్ వార్నర్ ఆస్ట్రేలియా ప్లేయర్‌గా జట్టును ఛాంపియన్‌గా నిలబెడితే, ఇప్పుడు మరో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఆరెంజ్ ఆర్మీని నడిపిస్తున్నాడు. మరి హార్డ్ మ్యాచుల్లో అన్నింటిలోనూ గెలిచి ఆనాటి 2016 మ్యాజిక్‌ను కమిన్స్ సేన రిపీట్ చేస్తుందో లేదో చూడాలి మరి.

## కోహ్లీ సరికొత్త రికార్డు..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ ఖాతాలో మరో అద్భుతమైన మైలురాయి చేరింది. ఐపీఎల్ ప్రారంభమైన 2008 సీజన్ నుంచి ఆర్సీబీ జట్టుకు నమ్మకమైన పిల్లర్‌గా నిలిచిన కోహ్లీ, ఐపీఎల్ 2026 క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించాడు. మే 26న ధర్మశాల వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఈ కీలక పోరులో బరిలోకి దిగడం ద్వారా, ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు ఆడిన దిగ్గజాల సరసన కోహ్లీ చోటు సంపాదించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రను తిరగేస్తే విరాట్ కోహ్లీ పేరిట లేని రికార్డు అంటూ లేదు. ఈ మెగా టోర్నీలో ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కోహ్లీనే అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను మొత్తం 9218 పరుగులు చేసి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. అంతేకాదు, ఐపీఎల్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు (76 హాఫ్ సెంచరీలు) చేసిన రికార్డు కూడా కోహ్లీ పేరిటే ఉంది. అతని తర్వాత డేవిడ్ వార్నర్ ఉండగా,



ప్రస్తుతం ఆడుతున్న యాక్టివ్ ప్లేయర్లలో కేఎల్ రాహుల్ 51 హాఫ్ సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు. ఈ గణాంకాలే ఐపీఎల్‌లో కోహ్లీ సృష్టించిన సామ్రాజ్యానికి అద్దం పడుతున్నాయి. తాజాగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న క్వాలిఫైయర్ 1 మ్యాచ్‌తో కలిపి విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో 18వ ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్ ఆడుతున్నాడు. దీనితో అతను శిఖర్ ధావన్, దినేష్ కార్తీక్, కీరన్ పొలార్డ్ వంటి దిగ్గజాల రికార్డును సమం చేశాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 28 మ్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో రవిచంద్రన్ అశ్విన్ (24 మ్యాచ్‌లు), సురేష్ రైనా (24 మ్యాచ్‌లు), రోహిత్ శర్మ (23 మ్యాచ్‌లు), అంబటి రాయుడు (23 మ్యాచ్‌లు), రవీంద్ర జడేజా (23 మ్యాచ్‌లు), డ్వేన్ బ్రావో (19 మ్యాచ్‌లు) ఉన్నారు. ఇప్పుడు వారి వెనుకే విరాట్ కోహ్లీ కూడా చేరిపోయాడు. ఐపీఎల్ నాకౌట్ స్టేజ్‌లో విరాట్ కోహ్లీ ప్రదర్శనపై భిన్నమైన రికార్డులు ఉన్నాయి. ఆర్సీబీ తరఫున అతను ఇప్పటివరకు 4 ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు ఆడాడు. ఫైనల్స్ లో కోహ్లీ 34.75 సగటుతో, 126.36 స్ట్రైక్ రేట్‌తో పర్వాలేదనిపించేలా రాణించాడు.



## నేడు సన్‌రైజర్స్, రాజస్థాన్ మధ్య పోరు

ఇక తప్పులు చేయడానికి అస్సలు ఛాన్స్ లేదు. ఓడిపోతే లగేజ్ సర్దుకుని ఇంటికి వెళ్లడమే. ఐపీఎల్ 2026 సీజన్ అత్యంత ఉత్కంఠభరితమైన ముగింపు దశకు చేరుకుంది. లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ఇప్పుడు ఎలిమినేటర్ పోరులో ముఖాముఖి తలపడేందుకు సిద్ధమయ్యాయి. లీగ్ పట్టికలో మూడో స్థానంలో నిలిచిన పాట్ కమిన్స్ సారథ్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్, నాలుగో స్థానాన్ని దక్కించుకున్న రియాన్ పరాగ్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ మధ్య ఈ హై–వోల్టేజ్ ఎలిమినేటర్ మ్యాచ్ నేటి రాత్రి జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు క్వాలిఫైయర్ 2కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఈ సీజన్ లీగ్ దశలో రాజస్థాన్‌పై సన్‌రైజర్స్ పూర్తి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ హైదరాబాద్ జట్టు విజయం సాధించడంతో మానసికంగా సన్‌రైజర్స్ బలంగా ఉంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ వంటి విధ్వంసకర బ్యాటర్లతో హైదరాబాద్ బ్యాటింగ్ లైన్ అప్ పటిష్టంగా కనిపిస్తోంది. మరోవైపు యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ ఫామ్‌లోకి రావడం రాజస్థాన్ రాయల్స్‌కు కలిసొచ్చే అంశం. అయితే, ముల్లన్‌పూర్ మైదానంలో రాజస్థాన్ జట్టుకు మంచి రికార్డు ఉంది. ఈ సీజన్‌లో ఇక్కడ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ రాజస్థాన్ విజయం సాధించడం విశేషం. ఈ హై–వోల్టేజ్ మ్యాచ్‌కు వేదికైన మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ముల్లన్‌పూర్) బ్యాటింగ్‌కు స్వర్గధామంగా పేరుగాంచింది. ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన మ్యాచ్‌లలో బ్యాటర్లు పరుగుల వరద పారించారు. చిన్న బౌండరీలు, వేగవంతమైన ఔట్‌ఫీల్డ్ కారణంగా బంతి క్షణాల్లో సరిహద్దులు దాటుతోంది. ఇప్పటికే ఈ మైదానంలో 220కి పైగా భారీ స్కోర్లు కూడా ఎంతో సులువుగా ఛేజ్ అయ్యాయి. మ్యాచ్ ప్రారంభంలో పేస్ బౌలర్లకు కాస్త స్వింగ్ లభించినప్పటికీ, సమయం గడిచేకొద్దీ పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది. ఇక్కడ టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని, రాత్రి వేళ ఛేజింగ్ వైపు మొగ్గు చూపే అవకాశం స్పష్టంగా ఉంది. ఐపీఎల్ చరిత్రలో ఈ రెండు జట్ల మధ్య రికార్డులను పరిశీలిస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్ స్పష్టమైన ఆధిక్యంలో కనిపిస్తోంది. ఇరు జట్లు ఇప్పటివరకు 23 మ్యాచ్‌ల్లో ముఖాముఖి తలపడగా, అందులో సన్‌రైజర్స్ ఏకంగా 14 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్ కేవలం 9 మ్యాచ్‌ల్లో మాత్రమే గెలుపొందింది. అంతేకాదు, ఈ 2026 సీజన్ లీగ్ దశలో జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ పాట్ కమిన్స్ నేతృత్వంలోని హైదరాబాద్ జట్టు రాజస్థాన్‌ను చిత్తు చేయడం విశేషం. హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో 57 పరుగుల తేడాతో, జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ ఘనవిజయం సాధించి మానసికంగా బలంగా ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ లతో పాటు ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ రూపంలో విధ్వంసకర బ్యాటింగ్ లైన్ అప్ ఉంది. ముఖ్యంగా క్లాసెన్ ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. బౌలింగ్‌లో ఇషాన్ మలింగ వికెట్ల వేట కొనసాగిస్తున్నాడు. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ జట్టు 15 ఏళ్ల సంచలన కుర్రాడు వైభవ్ సూర్యవంశీపై భారీగా ఆశలు పెట్టుకుంది. జైపూర్‌లో హైదరాబాద్‌పై కేవలం 36 బంతుల్లోనే శతకం బాదిన సూర్యవంశీ ఈ మ్యాచ్‌లోనూ కీలకం కానున్నాడు. అతనికి తోడుగా యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్ లతో రాజస్థాన్ బ్యాటింగ్ బలంగా ఉంది. బౌలింగ్‌లో జోఫ్రా ఆర్చర్ పవర్‌ప్లేలో వికెట్లు తీయడంపైనే రాజస్థాన్ గెలుపు అవకాశాలు ఆధారపడి ఉన్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ దూకుడుకు, రాజస్థాన్ రాయల్స్ వ్యూహాత్మక ఆటతీరుకు మధ్య జరగబోయే ఈ పోరు క్రికెట్ ప్రేమికులకు కంటిమీద కునుకు లేకుండా చేయడం ఖాయం. పంజాబ్ పిచ్‌పై మొదట్లో పేసర్లకు స్వింగ్ లభించే అవకాశం ఉన్నందున టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. మరి రేపు హైదరాబాద్ కేక పెడుతుందో, రాజస్థాన్ రాయల్స్ ప్రతీకారం తీర్చుకుంటుందో చూడాలి!

**రెండు జట్ల అంచనా తుది జట్లు (ప్లేయింగ్ 11):**

**సన్‌రైజర్స్ హైదరాబాద్:** ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, లియామ్ లివింగ్‌స్టోన్, పాట్ కమిన్స్ (కెప్టెన్), ఇషాన్ మలింగ, సాకిబ్ హుస్సేన్, శివాంగ్ కుమార్, జీషన్ అన్సారీ.

**రాజస్థాన్ రాయల్స్:** యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), షిమ్రాన్ హెట్‌మైర్, రవీంద్ర జడేజా, డోనోవన్ ఫెరీరా, జోఫ్రా ఆర్చర్, బ్రిజేష్ శర్మ, నాంద్రే బర్గర్, యష్ రాజ్ పుంజా.

## రియాన్ పరాగ్, వైభవ్ సూర్యవంశీ మధ్య కోల్డ్ వార్..?

ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ ఉత్కంఠ రేపుతున్న వేళ రాజస్థాన్ రాయల్స్ క్యాంప్‌లో తీవ్ర కలకలం రేగింది. మైదానంలో పరుగుల వరద పారిస్తున్న సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ, జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ మధ్య విభేదాలు భగ్గుమన్నట్లు



సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్‌గా మారింది. ముంబై విమానాశ్రయంలో ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన ఈ ఆసక్తికర ఘటనే ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ తర్వాత ఈ ఏడాది ప్లేఆఫ్స్ చేరిన నాలుగో జట్టుగా రాజస్థాన్ రాయల్స్ నిలిచింది. బుధవారం న్యూ చండీగఢ్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగబోయే ఎలిమినేటర్ మ్యాచ్ కోసం జట్టు ముంబై నుంచి చండీగఢ్‌కు విమానంలో ప్రయాణమైంది. లీగ్ దశ చివరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను ఓడించిన ఉత్సాహంలో ఉన్న రాయల్స్ ఆటగాళ్లు విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు ఈ వివాదం చోటుచేసుకుంది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆటగాళ్ల ఫొటోలను తీసేందుకు మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు ఎగబడ్డారు. ఈ క్రమంలో ఒక ఫోటోగ్రాఫర్ కెప్టెన్ రియాన్ పరాగ్, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీలను కలిసి ఒక ఫోటో ఇవ్వాల్సిందిగా కోరాడు. దీనికి పరాగ్ తనదైన శైలిలో స్పందిస్తూ, "మేమేమీ సినిమా స్టార్లం కాదు" అంటూ ఫోటో ఇవ్వడానికి నిరాకరించాడు. పరాగ్ చేసిన ఈ వ్యాఖ్య పక్కనే ఉన్న 15 ఏళ్ల వైభవ్‌కు నచ్చలేదు. దాంతో ఆయన తన కెప్టెన్‌ను ఎంతో సీరియస్‌గా, కోపంగా చూస్తూ ఉండిపోయాడు. ఈ చూపుల యుద్ధానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కావడంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తోందనే ప్రచారం ఊపందుకుంది. ఈ సీజన్లో రాజస్థాన్ రాయల్స్ జట్టును వైభవ్ సూర్యవంశీ ఒంటిచేత్తో ముందుకు నడిపిస్తున్నాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే జస్ప్రీత్ బుమ్రా, పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, సునీల్ నరైన్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లను నెట్ బౌలర్లకంటే హీనంగా బాదేస్తున్నాడు. తన కెరీర్లో రెండో ఐపీఎల్ సీజన్ ఆడుతున్న ఈ ఎడంచేతి వాటం బ్యాటర్.. 232.27 స్ట్రైక్ రేట్‌తో దాదాపు 600 పరుగులు సాధించాడు. యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ రాణిస్తున్నప్పటికీ, వైభవ్ ఆడే ఇన్నింగ్స్ జట్టు విజయాల్లో కీలక తేడాను చూపిస్తున్నాయి. నిజానికి వైభవ్ సూర్యవంశీ ఇంతలా రాణించడం వెనుక రియాన్ పరాగ్ ప్రోత్సాహం ఎంతో ఉంది. సంజూ శాంసన్ ఈ సీజన్లో చెన్నై జట్టుకు మారడంతో, రాజస్థాన్ సారథ్య బాధ్యతలను పరాగ్ అందుకున్నాడు. పరాగ్ నాయకత్వంలోనే వైభవ్ గత సీజన్లో అరంగేట్రం చేశాడు. కుమార్ సంగక్కర నేతృత్వంలోని మేనేజ్‌మెంట్ కూడా పరాగ్ కెప్టెన్సీని ఎంతగానో సమర్థించింది. మైదానంలో వైభవ్‌కు స్వేచ్ఛగా ఆడే అవకాశం కల్పించింది కూడా పరాగే. కానీ, ఇప్పుడు వీరిద్దరి మధ్య విమానాశ్రయంలో జరిగిన ఈ సంఘటన అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. వైభవ్ చాలా స్పష్టంగా, మనసులో ఏదీ దాచుకోకుండా మాట్లాడే మనస్తత్వం కలవాడు కావడం వల్ల కూడా ఈ చిన్న వివాదం పెద్దదిగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఫిల్ సాల్ట్ కమ్‌బ్యాక్ పై సస్పెన్స్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంగళవారం జరగబోయే క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది. గాయం కారణంగా లీగ్ దశలో చాలా మ్యాచ్‌లకు దూరమైన ఇంగ్లండ్ ఎక్స్‌ప్లోజివ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ అవైలబిలిటీపై ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ స్పందించాడు. వేలి గాయానికి లండన్ లో ట్రీట్‌మెంట్ చేయించుకుని ఇండియాకు తిరిగొచ్చిన సాల్ట్ ప్రస్తుతం ఫిట్‌గా ఉన్నాడని, ప్రాక్టీస్ సెషన్స్ లో పాల్గొంటున్నారని చెప్పాడు. అయితే తుది జట్టును ఇంకా ఖరారు చేయలేదని, మ్యాచ్ టైమ్‌లోనే నిర్ణయం తీసుకుంటామని



పాటిదార్ స్పష్టం చేశాడు. లీగ్ లో సాల్ట్ ప్లేస్ లో వచ్చిన జేకబ్ బెథెల్ పెద్దగా ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. ఆఖరి లీగ్ మ్యాచ్ లో ఓపెనర్‌గా వచ్చిన వెంకటేష్ అయ్యర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పై క్విక్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడి ఆకట్టుకున్నాడు. ప్రీ-మ్యాచ్ ప్రెస్ మీట్ లో రజత్ పాటిదార్ మాట్లాడుతూ, ఐపీఎల్ లో ప్రతి మ్యాచ్ లోనూ 200 ప్లస్ స్కోర్లు నమోదు అవుతుండటంతో బౌలర్లు మనుగడ సాగించడం చాలా కష్టంగా మారుతోందని అంగీకరించాడు. ఇప్పుడున్న రోజుల్లో 220 నుండి 250 పరుగుల స్కోర్లు కూడా సురక్షితం కాకపోవడం ఫాస్ట్ బౌలర్లకు పెద్ద ఆందోళనకరమైన విషయమని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం పిచ్‌లు అన్నీ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పాటు బౌండరీలు చిన్నగా ఉండటం, మంచు ప్రభావం చూపడం బౌలర్లకు పెద్ద సవాల్‌గా మారాయని చెప్పాడు. బౌలర్లు చిన్న తప్పు చేసినా బ్యాటర్లు సిక్సర్లుగా మారుస్తున్నారని, అయితే అందుబాటులో ఉన్న కండిషన్స్ లో బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వడానికే తాము ట్రై చేస్తామని పేర్కొన్నాడు. పిచ్ ఎలా ఉండాలనేది తమ చేతుల్లో లేదన్నాడు. ఈ ఏడాది ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను బెంగళూరు నుండి అహ్మదాబాద్‌కు మార్చడంపై రేగిన వివాదం గురించి అడిగిన ప్రశ్నకు పాటిదార్ చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. ఈ షిఫ్టింగ్ అనేది తన కంట్రోల్ లో లేని విషయమని , అహ్మదాబాద్ స్టేడియం ఒక చారిత్రాత్మక ప్రదేశమని, ఫైనల్ ఎక్కడ జరిగినా తమ పూర్తి ఫోకస్ కేవలం మ్యాచ్ గెలిచి ఫైనల్ కు చేరడంపైనే ఉంటుందని స్పష్టం చేశాడు. మితిమీరిన టికెట్ రిక్వెస్ట్‌లు, లోకల్ పొలిటికల్ కాంప్లికేషన్స్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ సమస్యల కారణంగానే బీసీసీఐ టైటిల్ పోరును అహ్మదాబాద్‌కు మారుస్తూ నిర్ణయం తీసుకుంది. లీగ్ దశలో ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ రెండు జట్లు సమానమైన పాయింట్లతో టేబుల్ లో టాప్-2లో నిలిచాయి.

## పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ గుడ్ బై..?

ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ప్రయాణం విచిత్రంగా ముగిసింది. తిరుగులేని ఆధిపత్యంతో ఆరంభంలో వరుసగా 7 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించి సరికొత్త చరిత్రను లిఖించిన పంజాబ్.. ఆ తర్వాత వరుసగా 6 మ్యాచ్‌ల్లో ఓడి ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై



అద్వితీయమైన విజయాన్ని అందుకున్నా.. ప్లేఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. పంజాబ్ ఆశలను ముంబై ఇండియన్స్ చిదిమేసింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో ముంబై ఓడిపోవడంతో పంజాబ్ ఇంటిబాట పట్టింది. అయితే ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ గుడ్‌బై చెబుతాడనే ప్రచారం జోరు అందుకుంది. ఈ సీజన్‌ను ఉద్దేశించి అయ్యర్ చేసిన ట్వీట్ ఈ ప్రచారానికి బలం చేకూర్చుతుంది. ఈ సీజన్‌లో అయ్యర్ అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా సత్తా చాటాడు. కానీ ఆశించిన ఫలితాన్నిఅందించలేకపోయాడు. మూడు రోజుల తర్వాత పంజాబ్ నిష్క్రమణపై శ్రేయస్ అయ్యర్ స్పందించాడు.'ప్రతీ పరుగు.. ప్రతీ క్షణం.. ప్రతీ పోరాట.. ఈ అధ్యాయం కృతజ్ఞతతో ముగిసింది. ఆకలి, కసితో తదుపరి అధ్యాయం మొదలవుతుంది.' శ్రేయస్ అయ్యర్ ట్వీట్ చేశాడు. అధ్యాయం ముగిసిందని పేర్కొనడంతో పంజాబ్‌కు వీడ్కోలు పలుకుతున్నాడా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అలాంటిది ఏం లేదని, తదుపరి సీజన్‌కు రెట్టించిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసంతో తిరిగి వస్తామని అయ్యర్ చెప్పకనే చెప్పాడని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన అయ్యర్ 498 పరుగులు చేశాడు. తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో అజేయ శతకంతో చెలరేగాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు శ్రేయస్ అయ్యర్‌ను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అందుకు తగ్గట్లుగానే అయ్యర్ సత్తా చాటాడు. దశాబ్దకాలం తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు. ఫైనల్లో ఆర్సీబీ చేతిలో ఓడి తృటిలో టైటిల్ చేజార్చుకున్నాడు. పంజాబ్ కింగ్స్‌ను వెనక్కి నెట్టి ప్లే ఆఫ్స్ చేరిన రాజస్థాన్ రాయల్స్.. మంగళవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది.

# ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి చేతుల మీదుగా "చెన్నై లవ్ స్టోరీ" మూవీ నుంచి 'వదలనే..' పాట విడుదల

కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత నాయకత్వ పోరుపై రాష్ట్ర అసెంబ్లీ విపక్ష నేత, బీజేపీ నేత ఆర్ అశోక తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌లో సాగుతున్న కుర్చీలాట వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కోమా దశలోకి వెళ్లిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా కుప్పకూలిపోయింది అని అన్నారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య సీఎం కుర్చీ కోసం జరుగుతున్న పోరును పరిష్కరించలేనంత బలహీనంగా కాంగ్రెస్ హైకమాండ్ తయారైందని ఆర్ అశోక ఎద్దేవా చేశారు. కర్ణాటక సీఎం మార్పుపై జోరుగా ప్రచారం సాగుతున్న తరుణంలో, సిద్ధరామయ్య, శివకుమార్ ఇద్దరూ ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ కావడానికి ముందు అశోక ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 'మంత్రులు ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లాల్లో పర్యటించాలని పముఖ్యమంత్రి గతంలో చెప్పారు. కానీ స్వయంగా ముఖ్యమంత్రే ఆ రూల్ పాటించడం లేదు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఏ ఒక్క మంత్రి కూడా తమ హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫోటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్ లో రూపొందుతున్న సినిమా "చెన్నై లవ్ స్టోరీ". ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ "చెన్నై లవ్ స్టోరీ" సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమా సెకండ్ సింగిల్ 'వదలనే..' పాటను సోమవారం హైదరాబాద్ లో జరిగిన గ్రాండ్ ఈవెంట్ లో ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి చేతుల మీదుగా లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్స్ మాధవపెద్ది సురేష్, కల్యాణి మాలిక్, అనూప్ రూబెన్స్, హరి గౌర, మార్క్ కె రాబిన్, సింజిత్ యెర్రమల్లి, చేతన్ భరద్వాజ్, స్వీకర్ అగస్తీ, సురేష్ బొబ్బిలి, వివేక్ సాగర్, శ్రీచరణ్ పాకాల, తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మాట్లాడుతూ – బేబి సినిమా చూసిన తర్వాత సాయి రాజేశ్ ఫ్యాన్స్ లో నేనూ ఒకరిగా మారిపోయాను. ఈ సినిమా సాంగ్స్, విజువల్స్ చూస్తుంటే బేబి సినిమా స్టాండర్డ్ లోనే "చెన్నై లవ్ స్టోరీ" ఉంటుందని, ఇదొక ఫీల్ గుడ్ మూవీ అని అర్థమవుతోంది. నా ఫ్రెండ్ మణిశర్మ చేసిన 'వదలనే..' పాట హాంటింగ్ గా ఉంది. ఈ పాటను మ్యూజిక్ లవర్స్, మ్యూజిక్ ప్లాట్ ఫామ్స్ వదలనే అనాలి. అంత పెద్ద విజయం సాధించాలి. ఈ చిత్రంలో ఏడు పాటలు ఉంటాయి. ఒక లవ్ స్టోరీలో ఏడు పాటలు ఉంటాయంటే ఇంక చెప్పక్కర్లేదు ఈ సినిమా బ్లాక్ బస్టర్ అనుకోవచ్చు. ఎందుకంటే లవ్ స్టోరీకి ప్రాణమే సంగీతం. మ్యూజిక్ ఈ సినిమాకు చక్కగా కుదిరింది. హీరో హీరోయన్స్ కూడా ఫ్రెష్ పెయిర్ గా కనిపిస్తున్నారు. చూడటానికి బాగున్నారు. హీరో హీరోయిన్స్ ఎక్స్ ప్రెషన్స్, విజువల్స్ బాగున్నాయి. ఈ వేదిక మీద ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ మిత్రులను కలుసుకోవడం సంతోషంగా ఉంది. చెన్నై లవ్ స్టోరీ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు. డైరెక్టర్ రవి నంబూరి మాట్లాడుతూ – ఈ వేదిక మీద మాట్లాడాలంటే భయమేస్తుంది. ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ ను చూస్తుంటే ఈ వేదిక ఒక మ్యూజిక్ యాప్ లా అనిపిస్తోంది. వదలనే పాట నా కెరీర్ లో బెస్ట్ సాంగ్ గా మిగిలిపోతుంది. మణిగారికి, అనంత శ్రీరామ్ గారికి థ్యాంక్స్. నా ప్రొడ్యూసర్స్ రాజేశ్, ఎస్ కే ఎన్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు. కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ – చెన్నై లవ్ స్టోరీ సినిమా ఈ ఏడాది బిగ్గెస్ట్ బస్టర్ లవ్ స్టోరీ మూవీ అవుతుంది. వంద కోట్లకు పైగా కలెక్ట్ చేస్తుంది. అప్పటిదాకా ఆడియెన్స్ ఈ చిత్రాన్ని వదలరు. అన్నారు. హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ మాట్లాడుతూ – నేను సింగర్ కావాలని ప్రయత్నించాను. ఏ కాంపిటేషన్ కు వెళ్లినా మణిశర్మ గారి పాటలు పాడాను. అలా ఆయన నన్ను కొత్త సింగర్ గా ఇన్స్ పైర్ చేశారు. ఇప్పుడు ఆయన మ్యూజిక్ చేస్తున్న సినిమాలో హీరోయిన్ గా నటించడం గౌరవంగా భావిస్తున్నా. సంగీతానికి ప్రాధాన్యత ఉన్న



చిత్రంలో చాలా ఇంపార్టెన్స్ ఉన్న పాత్రలో నటించే అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్స్ రాజేశ్ గారు, ఎస్ కేఎన్ గారికి, హీరో కిరణ్ గారికి, డైరెక్టర్ రవి గారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఒక మ్యూజిక్ లవర్ గా ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ తో వేదిక షేర్ చేసుకోవడం చాలా హ్యాపీగా ఉంది. వదలనే పాటను మీకు హ్యాపీగా అందిస్తున్నాం. ఈ పాట ఇప్పట్లో మిమ్మల్ని వదలదు. మా చెన్నై లవ్ స్టోరీ చిత్రాన్ని ఇలాగే సపోర్ట్ చేస్తూ ఉండండి. అన్నారు. ప్రొడ్యూసర్ సాయి రాజేశ్ మాట్లాడుతూ – మణిశర్మ గారి కోసం ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ మా ఈవెంట్ కు వచ్చారు. వీళ్లలో ప్రతి ఒక్కరితో నేను వర్క్ చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నా. మణిశర్మ గారు అప్పటికి ఇప్పటికి ఎప్పటికీ లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్, బిజీయెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్. ఆయనను కలిసినప్పుడు ఈ సినిమాలో అన్ని పాటలు మెలొడీస్ కావాలని చెప్పాను. ఇటీవల కాలంలో ఆయన ఒక సినిమా అన్ని మెలొడీ సాంగ్స్ ఇవ్వలేదు. ఆయన నుంచి మెలొడీ సాంగ్స్ మిస్ అవుతున్నాం. అందుకే చెన్నై లవ్ స్టోరీ సినిమాలోని ఏడు పాటలు మెలొడీస్ కావాలని అడిగాను. అలా మేము ఆయనను రిక్వెస్ట్ చేసి చేయించుకున్న చిత్రమిది. వదలనే పాట ఇంత బాగుందంటే క్రెడిట్ మణిగారితో పాటు అనంత శ్రీరామ్ గారికి, మా డైరెక్టర్ రవికి ఇవ్వాలి. హార్ట్ బ్రేకింగ్ సిచ్యువేషన్ లో ఈ సాంగ్ వస్తుంది. ఆ సందర్భానికి ముందు లిరిక్ రాసి, రవికి వినిపిస్తే, రవి నంబూరి డిఫరెంట్ అప్రోచ్ తో పాట రూపొందించారు. ఇలాంటి పాట తీసుకోవడానికి డైరెక్టర్ కు గట్స్ ఉండాలి. మణిగారు క ఇంటర్వ్యూలో చెప్పారు కొన్ని పాటలు ఇన్ స్టంట్ గా నచ్చుతాయి. మరికొన్ని నెమ్మదిగా ఆదరణ పొందుతాయి. అలాంటి పాటలు చిరకాలం మనసులో నిలిచిపోతాయి. వదలనే అలాంటి సాంగ్. ఇది మణిసార్ క్లాసిక్స్ లో ఒక టాప్ సాంగ్ లా ఉంటుంది. మూవీ రిలీజ్ అయ్యాక ఈ పాట మిమ్మల్ని వదలదు. ఇంటర్వెల్ ముందు, తర్వాత, సినిమా అంతా ఈ పాట ట్రావెల్ అవుతుంది. సినిమా రిలీజ్ అయ్యాక ఒక గొప్ప పాటగా నిలిచిపోతుంది. కిరణ్ గారు ఈ పాటలో అద్భుతంగా పర్ ఫార్మ్ చేశారు. ఈ లిరికల్ సాంగ్ లో ఆయన పర్ ఫార్మెన్స్ రివీల్ చేయొద్దని, అది బిగ్ స్క్రీన్ మీదే సినిమాలో ఆడియెన్స్ చూడాలని జాగ్రత్తగా ఎడిట్ చేశాం. ఈ మూవీ యాక్సెప్ట్ చేసినందుకు, ఈ పాత్రకు ప్రాణం పోసినందుకు కిరణ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. శ్రీ గౌరి ప్రియ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టింది. ఆమె క్యారెక్టర్ చుట్టూనే ఈ మూవీ రన్ అవుతుంటుంది. ఆమె తెలుగుమ్మాయి.

మంచి సింగర్ కూడా. ఈ సినిమా అందరి మనసులు గెలవాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ – చెన్నై లవ్ స్టోరీ గురించి లాస్ట్ టైమ్ చెప్పాను. నేను కూడా మీలాగే సినిమా కోసం వేచి చూస్తున్నా. త్వరగా సినిమా రిలీజ్ చేయమని మా ప్రొడ్యూసర్స్ ను అడుగుతున్నా. ఈ సినిమా ఎలాంటి విజయం అందించబోతుందో మాకు తెలుసు. వదలనే పాట గురించి చెప్పాలంటే..ఈ పాట పిక్చరైజేషన్ పాండిచ్చేరిలో చేశాం. ఒక బ్యూటిఫుల్ టెంపుల్ దగ్గర డైరెక్టర్ రవి నాకు, గౌరికి సీన్ చెప్పారు.

ఆ సీన్ చెబుతున్నప్పుడు నాకు, రవికి, గౌరికి కళ్లు చెమర్చాయి. అంత ఎమోషనల్ అయ్యాం. ఈ పాటలో ఫస్ట్ వచ్చిన ఆ సీన్ విజువల్ తెలుగు సినిమాల్లో ఒక ఐకానిక్ సీన్ గా మిగిలిపోతుంది. మణిగారికి ఎంత థ్యాంక్స్ చెప్పినా తక్కువే. గురుతుందా, వదలనే, రాబోయో సాంగ్..ఇలా అన్ని సాంగ్స్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. ఇప్పుడు లిరికల్ గా మీకు ఎంత నచ్చుతుందో సినిమా చూసి బయటకు వచ్చాక అంతకంటే ఎక్కువగా వదలనే సాంగ్ నచ్చుతుంది. చెన్నై లవ్ స్టోరీ సినిమా చూసి బయటకు వచ్చాక ఈ పాట హాంట్ చేస్తూనే ఉంటుంది. వదలనే సాంగ్ విన్నప్పుడు ఎలా ఎగ్జైట్ అయ్యానో ఇప్పుడు కూడా అదే ఫీల్ కలుగుతోంది.జిల్లాల్లో పర్యటించడం లేదు. అందరూ ఢిల్లీ ర్యటనలోనే బిజీగా ఉన్నారు' అని అశోక విమర్శించారు. 'అధికార పోరు వల్ల పాలన కుప్పకూలే ప్రమాదం ఉందని రాష్ట్ర హోంమంత్రి జి.పరమేశ్వర గతంలోనే హెచ్చరించారు. కానీ పాలన కుప్పకూలి అప్పుడే ఏడాది దాటిపోయింది. ఇప్పుడు రాష్ట్రంలో ఎవరు సీఎంగా ఉంటారు. ఎవరు పదవి నుంచి తప్పుకుంటారో ఎవరికీ తెలియడం లేదు. ఈ గొడవలతో ప్రజలు చాలా విసిగిపోయారు' అని అశోక మండిపడ్డారు. అధికారం కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న కాంగ్రెస్ నేతలు, వెంటనే బెంగళూరుకు వచ్చి రాష్ట్ర సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల దృష్టిలో ప్రస్తుత ప్రభుత్వం ఉండి కూడా చచ్చిపోయినట్లే అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

ఇక కలబురగి జిల్లా ఆలంద్‌లోని లాడ్లే మాషాక్ దర్గాకు సంబంధించి 2022లో జరిగిన దాడుల నాటి కేసులను కాంగ్రెస్ సర్కార్ వెనక్కు తీసుకోవడాన్ని అశోక తప్పుపట్టారు. దీనిని మైనారిటీలను ఆకర్షించే ఓటు బ్యాంకు రాజకీయంగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి చర్యల వల్లే ఇతర ప్రాంతాల్లో మతపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని, హిందూ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల భత్కల్‌లోని జగతే కట్టె వద్ద పునర్నిర్మించిన 'మూరి కట్టె' అనే మతపరమైన వేదికను మైనారిటీ వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు ధ్వంసం చేశారని ఆయన గుర్తు చేశారు. "ఆ ఘటన సమయంలో పోలీసులు, హిందూ కార్యకర్తలపై దాడులు జరిగాయి. అయినప్పటికీ ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదు" అని అశోక మండిపడ్డారు. కాంగ్రెస్ మైనారిటీ బుజ్జగింపు ధోరణికి, హిందువులను రక్షించడంలో వైఫల్యానికి, ఓటు బ్యాంకు రాజకీయాలను వ్యతిరేకంగా మే 29న బీజేపీ 'భత్కల్ ఛలో' నిరసన కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటించారు.



## 'మా ఇంటి బంగారం' కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉంటుంది..

### ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సమంత

ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. సమంత ప్రధాన పాత్రలో నందినీ రెడ్డి తెరకెక్కించిన ఈ మూవీని జూన్ 19న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో.. సమంత మాట్లాడుతూ .. ''మా ఇంటి బంగారం' ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను. మా కోసం ఇక్కడికి వచ్చిన ప్రతీ ఒక్క అభిమానికి థాంక్స్. నందినీ గారు, రాజ్ గారు ప్రతీ విషయంలో పర్ ఫెక్ట్‌గా ఉంటారు. ఇంత వరకు నేను వారితో వాదించే విషయం గానీ, అలాంటి ఓ ఘటన గానీ ఎదురు కాలేదు. 'మా ఇంటి బంగారం'లో ప్రతీ ఎమోషన్ ఉంటుంది. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉంటుంది. యాక్షన్, డ్రామా, కామెడీ అన్ని అంశాలుంటాయి. జూన్ 19న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి. అభిమానులంతా గర్వపడేలా ఈ సినిమా ఉంటుంది' అని అన్నారు. నందినీ రెడ్డి మాట్లాడుతూ .. 'సమంత గారు దినదినాభివృద్ధి చెందుతున్నారు. ఒకప్పటి సమంతకి ఇప్పటి సమంతకు ఎంతో తేడా ఉంది. ఇప్పుడు ఆమె నెక్ట్స్ లెవెల్లో ఉన్నారు. యాక్షన్, కామెడీ, ఎమోషన్ ఇలా ప్రతీ సీన్‌లో సమంత అదరగొట్టేశారు. నేను కూడా సమంత అభిమానిగానే మానిటర్ ముందు కూర్చుని చూశా. కచ్చితంగా ఈ సినిమా బ్లాస్ట్ అవుతుంది. అందరినీ ఆకట్టుకునేలా 'మా ఇంటి బంగారం' ఉంటుంది' అని అన్నారు. రాజ్ నిడిమోరు మాట్లాడుతూ .. ''మా ఇంటి బంగారం' అనే పేరులోనే ఎంతో ఎఫెక్షన్, లవ్ ఉంటుంది. దాని వెనకాల డార్క్ సైడ్, పొసెసివ్ నెస్ కూడా ఉంటుంది. సమంత, నందినీ రెడ్డి మధ్య ఉండే క్లోజ్‌నెస్ అందరికీ తెలిసిందే. వారిద్దరి మధ్య మంచి బాండింగ్ ఉంది. అందుకే నందినీ రెడ్డిని దర్శకురాలిగా తీసుకున్నాం. శ్రీముఖి మాట్లాడుతూ .. 'సమంత గారు హీరోయిన్ అని చెప్పడంతోనే కథ వినకుండానే ఓకే చెప్పాను. సమంత నిజంగానే ఓ బంగారం. ఆమె యాక్షన్ లైవ్‌లో చూడటం ఓ ట్రీట్. ఈ చిత్రంలో ఆమె నవ్విస్తారు, ఏడ్పిస్తారు, ఫైట్స్ చేస్తారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన నందినీ రెడ్డి గారికి థాంక్స్. రాజ్ గారితో అసోసియేట్ అవ్వడం ఆనందంగా ఉంది. అభిమానులందరి ప్రేమతో ఈ చిత్రం పెద్ద విజయం సాధిస్తుందని కోరుకుంటున్నాను' అని అన్నారు. ఈ సినిమాలో దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్ని పోషించారు. శ్రీ ముఖి, గౌతమి, ఆనంద్, లక్ష్మీ, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజూష తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు.

## మే 28న విడుదల కానున్న శ్రద్ధాదాస్ మైథలాజికల్ థ్రిల్లర్ 'త్రికాల'

- సనాతన ధర్మ రహస్యాల నేపథ్యంలో తెరకెక్కిన మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్
- హై క్వాలిటీ VFX, గ్రాండ్ విజువల్స్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ
- ట్రైలర్, పాటలకు భారీ స్పందన.. పెరిగిన అంచనాలు
- చాగంటి ప్రొడక్షన్ LLP సమర్పణలో వరల్డ్‌వైడ్ రిలీజ్
- సినిమాకు హైలైట్‌గా హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం

భారతీయ సనాతన ధర్మంలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలను ఆధారంగా చేసుకుని రూపొందిన మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్ 'త్రికాల' ప్రపంచవ్యాప్తంగా మే 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ నటి శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో మాస్టర్ ఫేమ్ మహేంద్రన్, అజయ్, సీనియర్ నటి ఆమని కీలక పాత్రలు పోషించారు. మణి తెల్లగూటి కథ, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాధిక–శ్రీనివాస్ నిర్మించగా, చాగంటి ప్రొడక్షన్ LLP ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, ప్రచార చిత్రాలు, పాటలు ప్రేక్షకుల్లో సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. ముఖ్యంగా అడవి నేపథ్యంలో రూపొందించిన విజువల్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, వెన్నులో వణుకు పుట్టించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ట్రైలర్‌ను బట్టి చూస్తే ఇది



కేవలం సాధారణ హారర్ చిత్రం కాకుండా దైవిక శక్తులు, అతీత శక్తుల మధ్య జరిగే సస్పెన్స్‌భరితమైన మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కినట్టు తెలుస్తోంది. హైఎండ్ VFX, అద్భుతమైన కెమెరా వర్క్ సినిమాకు మరింత గ్రాండియర్ తీసుకువచ్చాయి. ముఖ్యంగా "అమ్మ" పాట ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేస్తూ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. శ్రద్ధాదాస్ కొత్త లుక్, మాస్టర్ మహేంద్రన్ యాక్షన్ సీక్వెన్స్‌లు, అజయ్ పవర్‌ఫుల్ క్యారెక్టర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతున్నాయి. 'త్రికాల' టైటిల్ కూడా ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సందర్భంగా దర్శకుడు మణి తెల్లగూటి మాట్లాడుతూ... "ప్రపంచంపై చీకటి కమ్ముకున్న సమయంలో వెలుగుగా అవతరించే ఒక శక్తి చుట్టూ 'త్రికాల' కథ సాగుతుంది. సనాతన ధర్మంలోని కొన్ని ఆధ్యాత్మిక అంశాలను థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో మిళితం చేసి ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ఇప్పటికే ట్రైలర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రేక్షకులకు ఇది సరికొత్త అనుభూతిని అందిస్తుంది" అని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ... "మైథలాజికల్ టచ్‌తో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సంస్కృతి, ఆధ్యాత్మికత, థ్రిల్ అంశాల సమ్మేళనంగా రూపొందిన 'త్రికాల' ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది" అని పేర్కొన్నారు. ఈ చిత్రానికి 'అర్జున్ రెడ్డి', 'అనిమల్', 'స్పిరిట్' వంటి చిత్రాలకు సంగీతం అందించిన హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం సమకూరుస్తున్నారు. ఆయన అందించిన మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలవనుందని చిత్రబృందం చెబుతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి నార్త్ ఇండియాలో కూడా మంచి బిజినెస్ జరిగినట్లు సమాచారం. హిందీ శాటిలైట్ హక్కులతో పాటు డబ్బింగ్ రైట్స్ కూడా ఫ్యాన్సీ రేటుకు అమ్ముడైనట్లు తెలుస్తోంది. టాలీవుడ్‌లో 'సిద్ధు ఫ్రమ్ శ్రీకాకుళం' చిత్రంతో హీరోయిన్‌గా పరిచయమైన శ్రద్ధాదాస్, 'ఆర్య 2', 'గుంటూరు టాకీస్', 'ఏక్ మినీ కథ', 'డిక్టేటర్', 'నాగవల్లి' వంటి చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పుడు 'త్రికాల'లో మరో విభిన్నమైన పాత్రలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మొత్తంగా మైథలాజికల్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందిన 'త్రికాల' మే 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండటంతో సినీ అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది.



## 'ఎపిక్ – ఫస్ట్ సెమిస్టర్' నుండి 'ప్రియసఖి' గీతం విడుదల..

### హృదయాలను కొల్లగొడుతోన్న హేషమ్ అబ్దుల్ వహాబ్ మెలోడీ

'ఎపిక్ – ఫస్ట్ సెమిస్టర్' చిత్ర బృందం తాజాగా రెండవ గీతం 'ప్రియసఖి'ని విడుదల చేసింది. ఈ పాట తన భావోద్వేగ లోతు, హాయినిచ్చే అనుభూతితో ఇప్పటికే ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటోంది. ప్రేమ అనే భావన చుట్టూ అల్లుకున్న ఈ పాట, ఒక యువకుడు తనకు ఎంతో ప్రత్యేకమైన వ్యక్తి పట్ల మనసులో దాచుకున్న మౌన భావాలను, ఆరాధనను, అనురాగాన్ని అందంగా ఆవిష్కరించింది. గేయ రచయిత సురేష్ బనిశెట్టి అందించిన సాహిత్యం సరళంగా ఉంటూనే, హృదయానికి హత్తుకునేలా ఉంది. ప్రతి పదం పాట భావానికి అద్భుతంగా సరిపోతూ, శ్రోతలను తక్షణమే ఆకట్టుకుంటుంది. ఈ స్వరకల్పనకు ప్రాణం పోస్తూ, గాయకుడు కె.ఎస్. హరిశంకర్ తన మృదువైన, భావయుక్తమైన గాత్రంతో మంత్రముగ్ధులను చేశారు. సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ సరికొత్తగా, ప్రశాంతంగా, భావోద్వేగభరితంగా ఉండే ఒక బాణీని సృష్టించి మరోసారి తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ పాటలో వాద్య సంగీతం మృదువుగా సాగుతూ, గాత్రాన్ని మించిపోకుండా భావాన్ని మరింత మెరుగుపరిచింది. ఈ పాట ఒక ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తూనే, తెలియని భావోద్వేగాన్ని మిగులుస్తుంది. అందుకే ఈ గీతం ఒకసారి వింటే మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా ఉంది. లండన్ నేపథ్యంతో చిత్రీకరించిన 'ప్రియసఖి' పాట దృశ్యపరంగా అద్భుతంగా ఉంది. ఆ సుందరమైన దృశ్యాలు పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చాయి. నాయకానాయికలు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య మధ్య కనిపించిన కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'బేబీ' తర్వాత అత్యంత ప్రేమించబడిన వెండితెర యువ జంటలలో ఒకటిగా వారు ఎందుకు నిలిచారో, ఈ పాట మరోసారి గుర్తు చేస్తోంది. '90s' వెబ్ సిరీస్ తో ఆకట్టుకొని, వెండితెరకు దర్శకుడిగా పరిచయమవుతున్న ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ సినిమా 2026 జూలైలో థియేటర్లలో అడుగు పెట్టనుంది. 'ప్రియసఖి' పాటతో ఈ చిత్రం భావోద్వేగం, అమాయకత్వం, హృద్యమైన క్షణాలతో నిండిన ఒక అందమైన ప్రేమకథను అందిస్తుందని హామీ ఇస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన విశేషాలు త్వరలో వెలువడనున్నాయి.

## విరాట్ కర్ణా, అభిషేక్ నామా, నిక్ స్టూడియోస్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'నాగబంధం' ఘనంగా జరిగిన 3D స్టాండీ కర్టెన్ రైజర్ ఈవెంట్

భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న మైథలాజికల్ యాక్షన్–అడ్వెంచర్ 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' పై రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు అభిషేక్ నామా, హీరో విరాట్ కర్ణ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రం ప్రతి ప్రమోషనల్ అప్డేట్‌తో దేశవ్యాప్తంగా ఆకట్టుకుంటుంది. భారతీయ పురాణాలు, అడ్వెంచర్, ప్రాచీన రహస్యాలు, దైవిక శక్తులు, హై–ఆక్టేన్ యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఇప్పటివరకు చూడని సినిమాటిక్ అనుభూతిని అందించనుంది. ఎన్ఐకే స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ సమర్పిస్తోంది. భారీ నిర్మాణ విలువలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. తాజాగా చిత్ర బృందం హైదరాబాద్‌లోని ఏఎంబీ సినిమాస్లో ప్రత్యేకంగా రూపొందించిన 'నాగబంధం' 3D స్టాండీ కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో



హీరో విరాట్ కర్ణ, హీరోయిన్ నభా నటేష్, నిర్మాత పాల్గొని 3D స్టాండీని లాంచ్ చేశారు. భారీ ఎత్తున హాజరైన అభిమానుల మధ్య ఈ ఈవెంట్ ఉత్సాహభరితంగా సాగింది. ప్రాచీన దేవాలయాలు, మిస్టికల్ ప్రపంచాలు, భారీ యుద్ధ ఘట్టాలు, దైవిక శక్తులతో కూడిన సన్నివేశాలను అత్యాధునిక సాంకేతికతతో తెరపై ఆవిష్కరించేందుకు చిత్రబృందం కృషి చేస్తోంది. ప్రపంచ స్థాయి సినిమాటిక్ అనుభూతిని అందించేలా ప్రతి ఫ్రేమ్‌ను తీర్చిదిద్దుతున్నారు. ఇండస్ట్రీ వర్గాలు ఇప్పటికే 'నాగబంధం'ను ఇటీవలి కాలంలో భారతీయ సినిమా నుంచి రాబోతున్న అతిపెద్ద విజువల్ స్పెక్టకల్స్‌లో ఒకటిగా అభివర్ణిస్తున్నాయి. నార్త్ ఇండియాలో అన్ని భాషల థియేట్రికల్ రిలీజ్ హక్కులను ప్రముఖ సంస్థ జీ స్టూడియోస్ సొంతం చేసుకుంది. హిందీ మార్కెట్‌లో భారీ స్థాయిలో విడుదలకు ప్లాన్ చేస్తున్న ఈ భాగస్వామ్యం 'నాగబంధం'కు దేశవ్యాప్తంగా మరింత చేరువ చేయనుంది. అలాగే ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. తెలుగు శాటిలైట్ హక్కులను స్టార్ మా సొంతం చేసుకోవడం ఈ ప్రాజెక్ట్‌పై ట్రేడ్ వర్గాల్లో ఉన్న నమ్మకాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, రిషబ్ సావ్నే తదితర ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం భారతీయ సినీ పరిశ్రమలో మైథలాజికల్ అడ్వెంచర్ జానర్‌కు కొత్త నిర్వచనం ఇవ్వనుంది, భారీ నిర్మాణ విలువలు, అద్భుతమైన విజువల్స్, ఉత్కంఠభరిత యాక్షన్ ఘట్టాలు, అడ్వెంచర్ ఎపిసోడ్లు, పవర్ ఫుల్ మ్యూజిక్, ఆసక్తికరమైన కథాంశంతో 'నాగబంధం' 2026లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380